## రాష్ట్ర అభివృద్ధిపై గ్రామస్థాయిలో చర్చ జరగాలి



8లో.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 30, మే, 2023 16 పేజీలు





విద్యార్హతల ప్రకారం సర్దుబాటు

రెవిన్యూ శాఖలో కొనసాగించాలని డిమాండ్

# జిల్లాలో విఆర్‌ఎల వివరాల సేకరణ


వివరాలు 2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:

ఏళ్ల తరబడి విఆర్‌ఎలుగా పనిచేస్తున్నారు. గ్రామాల్లో ఏ సమస్యలున్నప్పటికీ మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. గ్రామ రెవిన్యూ సహాయకులు లేని రెవిన్యూ వ్యవస్థను చూడలేము. చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఎదుగు బొదుగు లేని జీవనం కొనసాగించారు. ఎన్నాళ్లీ గొడ్డు చాకిరీ అంటూ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేపట్టారు. ఎట్టకేలకు స్పందించిన ప్రభుత్వం విఆర్‌ఎల సర్వీస్ క్రమబద్ధీకరణ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జనగామ జిల్లాలో విఆర్‌ఎలను సర్దుబాటు చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.



# ఆగని భ్రూణ హత్యలు

నగరంలో పెరుగుతున్న లింగనిర్ధారణ సెంటర్లు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

వరంగల్ క్రైం ప్రభాతవార్త :

గ్రేటర్ వరంగల్ పరిధిలో రోజు రోజుకు భ్రూణ హత్యలు పెరిగిపోతున్నాయి. ఎన్ని దాడులు చేసి కేసులు నమోదు చేసినా లింగ నిర్ధారణ సెంటర్ల ఆగడాలు పెరిగిపోతున్నాయి. తాజాగా కెయుసి పోలీస్ స్టేషన్ పరిధిలో లింగ నిర్ధారణ సెంటర్లపై దాడులు చేయడంతో కళ్లు జిగేల్ మనేలా నిజాలు బయట పడ్డాయి.




2 లో..



## ఆశించిన తెలంగాణ కోసం ఉద్యమానికి సిద్ధం కావాలి



16లో..

అమరవీరుల స్థూపం ఆవిష్కరణలో

రాష్ట్ర ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ కోదండరాం



## వైభవోపేతంగా నిర్వహించనున్న దశాబ్ది వేడుకలు

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య



16లో..





# జిల్లాలో విఆర్ఎల వివరాల సేకరణ

(మొదటి పేజీ తరువాయి..)

పలు ప్రభుత్వ శాఖల్లో వారిని సర్దుబాటు చేస్తామని కెసిఆర్ ప్రకటించగా మండల స్థాయిలో వారి వివరాలు సేకరించే పనుల్లో అధికారులు ఉన్నారు. వయస్సు మీద పడి 55 సంవత్సరాలు నిండిన వారి పిల్లలకు వారసత్వ ఉద్యోగాలు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అంతే కాకుండా ఉన్నత విద్యార్హతలు ఉన్న వారికి పదోన్నతులు కల్పిస్తామని పేర్కొంది. విఆర్ఎలు 80 రోజులు నిరవధిక సమ్మె చేసినప్పుడు పైన పేర్కొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి న్యాయమైన కోరికలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం డిమాండ్ల పరిష్కారానికి హామీ ఇచ్చింది. పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించిన పోటీ పరీక్షల ద్వారా కొంత మంది రెగ్యులర్ ప్రాతిపదికన నియామకమయ్యారు. వారి విద్యార్హతలను కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అదే విధంగా 2023, మే 15 నాటికి విద్యార్హతలను, వయస్సు, ఏ పద్ధతిలో నియామకమయ్యారో తదితర వివరాలతో పాటు అందుకు అవసరమైన ధృవపత్రాలను కూడా పరిశృలిస్తున్నారు. అనారోగ్యానికి గురైన వారి వివరాలు, వారి కింద ఎవరు పనిచేస్తున్నారో, వారికున్న సంబంధాలు తెలుసుకుని వివరాలను పంపిస్తున్నారు. ఆయా జిల్లా కలెక్టర్ కార్యాలయాల నుండి విఆర్ఎల వివరాలు ప్రభుత్వానికి పంపిన మీదట సర్వీస్ క్రమబద్దీకరణకు సంబంధించి ఆర్డర్స్ ఇవ్వనున్నారు. ఈ ప్రక్రియ అంతా పూర్తి కావడానికి కొంత సమయం పట్టనుంది. ఇదిలా ఉండగా విఆర్ఎలను ఇతర శాఖలకు పంపకుండా రెవిన్యూ శాఖలోనే కొనసాగించాలని ఆ సంఘం నాయకులు కోరుతున్నారు. ఈ మేరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు శతవిధాలా కృషి చేస్తున్నారు. అయితే ఇప్పటికే విఆర్వోల వ్యవస్థ రద్దు అయింది. ఉన్న విఆర్ఎలను ఇతర శాఖలకు పంపితే గ్రామాల్లో ప్రజల సేవలకు ఇబ్బంది కలగనుంది. గ్రామాలోల 56 రకాల విధులను వారు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామాల్లో ప్రాథమిక సమాచారం మండల స్థాయి రెవిన్యూ అధికారులకు తెలియాలంటే విఆర్ఎలు రెవిన్యూశాఖలో ఉండాల్సిందే అంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో క్షేత్ర స్థాయిలో విఆర్ఎలు ప్రధాన భూమిక వహిస్తున్నారు. అన్ని శాఖల కార్యకలాపాల్లో భాగస్వామ్యం ఉంటున్న విఆర్ఎల పాత్ర ఎంత కీలకమో అవగతమవుతుంది. విద్యార్హతలే క్రమబద్దీకరణకు ప్రామాణికంగా తీసుకుంటే తగిన విద్యార్హతలు లేని విఆర్ఎల కుటుంబాల్లో అర్హతలు ఉన్న వారికి ఉద్యోగాలు ఇవ్వాలని ట్రెసా డిమాండ్ చేస్తుంది. 10వ తరగతి కంటే తక్కువ విద్యార్హతలు ఉన్న విఆర్ఎల విషయంలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. విఆర్ఎలకు పే స్కేల్ ఇచ్చి రెవిన్యూ శాఖలోనే కొనసాగించాలని ఆ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ వారం, పది రోజుల్లో సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేయనున్నారు.

# ఆగని భ్రూణహత్యలు

(మొదటి పేజీ తరువాయి..)

పోలీసుల అరెస్టులు చూస్తుంటే నగరంలో బ్రూన హత్యలు జోరుగానే సాగుతున్నాయనే ప్రచారానికి ఆజ్యం పోసినట్లు అవుతుంది. వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్ సోమవారం కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే:శంలో వివరాలు వెల్లడిస్తూ గోపాల్‌పూర్ ప్రాంతంలోని వెంకటేశ్వర కాలనీనందు ఎలాంటి విధ్య వైధ్యం అర్హతలు లేకుండా లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడుతూ అవసరమై వారికి గర్భస్రావాలకు పాల్పడుతున్న ముఠాకు చెందిన 18మంది నిందుతులను యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, టాస్క్‌ఫోర్స్ విభాగం, కెయుసి పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేయగా మరో ఇద్దరు నిందుతులు పరారిలో ఉన్నారు. వీరినుండి లింగనిర్ధారణకు ఉపయోగించే స్కానర్లు 18సెల్ ఫోన్లు, 73వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. కెయు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనిలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని గర్భవతులకు లింగనిర్ధారణ చేసేందుకు కొద్దిపాటి సిబ్బందితో పోర్టబుల్ స్కానర్ల సహాయంతో స్కానింగ్ కేంద్రాన్ని రహాష్యంగా నిర్వహిస్తున్నారు. ఒక్కొక్క గర్భస్రావానికి 20వేల నుండి 30వేల వరకు డబ్బులు డిమాండ్ చేసి తీసుకుంటున్నారు. ఈ ముఠాను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన అదనపు డిసిపి కె.పుష్పారెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఎసిపి జితేందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు సుజాత, శ్రీనివాస రావు, జనార్ధన్ రెడ్డి, వినయ్ కుమార్, ఎస్సైలు టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని కమీషనర్ అభినందించారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పువ్వాడ



అశ్వాపురం,మే29,ప్రభాతవార్త.

మండలంలో పలు అభివృద్ధి పనులకు సోమవారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్,ప్రభుత్వవిప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు శంకుస్థాపనలు చేశారు.నెల్లిపాకబంజర నుండి మణుగూరు వెళ్లే రహదారిలో రాళ్ళవాగుపై 1.80కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ వంతెనకు, తుమ్మలచెరువు లోతువాగుపై 5కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ వంతెనకు,గొందిగూడెం ఇసుకవాగుపై 7కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ వంతెనకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా గొందిగూడెంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ తెలంగాణ సమాజాన్ని అన్నిరంగాలలో అభివృద్ధిచేస్తున్న కేసీఆర్‌ను గద్దెదించుతామని విర్రవీగుతున్న వారికి చురకలు అంటించారు.ఏం చూసుకొని ఎగిరి పడుతున్నావని, అభివృద్ధి నిరోధకుడివి నీలాంటి వారికి సరైన సమయంలో ప్రజలే బుద్ధి చెపుతారన్నారు. మారుమూల ప్రాంతాల్లో రేగా చేస్తున్న అభివృద్ధిని ప్రశంసించారు. సమైక్యపాలనలో సాధ్యంకాని పనులు నేడు సుసాధ్యం అవుతున్నాయన్నారు. రేగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని, కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, పోడుభూములకు కేసీఆర్ శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, అడిషనల్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, స్థానిక బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా దశాబ్ది వేడుకలు నిర్వహించాలి

కొత్తగూడెం, మే 29 - ప్రభాతవార్త:

పండుగ వాతావరణంలో వైభవోపేతంగా దశాబ్ది వేడుకలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలోనుంచి కలెక్టర్ అనుదీప్ పాల్గొన్నారు. 2 నుంచి 22వ తేదీ వరకు దశాబ్ది వేడుకల్లో మన ప్రగతి చాటే విధంగా ఘనంగా నిర్వహించాలని ఆమె సూచించారు. రైతు దినోత్సవం, ఊరూరా చెరువుల పండుగ నిర్వహణ పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపిసూనత ప్రణాళికత యారు చేసుకోవాలన్నారు. రైతు దినోత్సవం నాడు జిల్లాలో ఉన్న రైతు వేదికల్లో వేడుకలు జరగాలని, ప్రతీ గ్రామం నుంచి రైతులను డప్పులతో ఘనంగా పండుగ వాతావరణంలో రైతు వేదికలకు తీసుకొని రావాలని, అక్కడ ప్రభుత్వం ప్రతీ రైతుకు కల్పించిన సౌకర్యాలు, అందించిన సహాయంపై తెలియజేయాలని అన్నారు. భోజన ఏర్పాట్లు ఉండాలని, జూన్ 8న ఊరూరా చెరువుల పండుగ సందర్భంగా గ్రామాల్లో ఉన్న చెరువు వద్ద బతుకమ్మ, బోనాలతో సాంస్కృతిక కార్యక్రమాలు, కట్ట మైసమ్మ పూజ, భోజనాలు పకడ్బందీగా జరగాలని అన్నారు. జిల్లాలో అన్ని శాఖల ద్వారా సాధించిన ప్రగతిని వివరించేలా పకడ్బందీగా దశాబ్ది వేడుకలను నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వాడవాడలా దశాబ్ది వేడుకలు జరగాలి




**- అధికారులను ఆదేశించిన కలెక్టర్ అనుదీప్**

కొత్తగూడెం, మే 29 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు వాడవాడలా ప్రతీ రోజు ఒక పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై పరిశ్రమలు, అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జూన్ రెండో తేదీన ఉదయం 9 గంటలకు కొత్తగూడెం పట్టణంలోకి ప్రగతి మైదానంలో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించే కార్యక్రమం ఉంటుందని, తదుపరి 9 గంటలకు ఐడీవోసీ కార్యాలయంలో జాతీయ పతాకా విష్కరణ ఉంటుందని అన్నారు. తదుపరి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అతిథి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారని అన్నారు. తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలపై కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, అన్నారు. సభా ప్రాంగణంలో మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలన్నారు. ఐడీవోసీ కార్యాలయం బయట ఉన్న కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేయాలన్నారు. గ్రామం, మండలం, జిల్లా స్తాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను, ప్రధాన కూడళ్లను సిరీస్ బల్బులతో అందంగా విద్యుదీనదకరించాలని చెప్పారు. రోజువారీ కార్యక్రమాలను విజయవంతం నిర్వహించేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆహనాలపై అధికారులు దశాబినద ఉత్సవాల లోగోను వాహనానికి వెనుకా ముందు అంటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సింగరేని, కేటీపీఎస్, బీపీఎల్ అధికారులు పాల్గొన్నారు.



# షెడ్డును తొలగించిన అధికారులు

**- వార్త కథనంపై స్పందించిన తహసీల్దార్**

**- ప్రభుత్వ స్థలం అంటూ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడి**

చంద్రుగొండ, మే 29 - ప్రభాతవార్త:

చంద్రుగొండ మండల కేంద్రంలో సాయికృష్ణ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని అక్షరాల అరకోటికి అమ్మినట్లు అనే శీర్షిక సోమవారం వార్తా పత్రికలో ప్రచురితం అయిం ది. ఈ కథనానికి స్థానిక తహసీల్దార్ రవికుమార్ స్పందించారు. సోమవారం ఉదయం తమ సిబ్బందితో ప్రభుత్వ స్థలంలో నిర్మించిన షెడ్డును తొలగించారు. త్వరలోనే ఈ స్థలంలో ప్రభుత్వ భూమి అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములు క్రయ విక్రయాలు జరిగినట్లు తెలిస్తే అమ్మిన వారు కొన్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

అదే విధంగా ఆ భూమిని స్వాధీనం పర్చుకుంటా మన్నారు. ఈ మధ్యకాలంలో బంక్ చుట్టుపక్కల కొందరు భవనాలు నిర్మించుకొని దొంగ ఇంటి నంబర్లు తీసుకొని విద్యుత్ మీటర్లు తీసుకున్నట్లు తెలుస్తుంది. బంక్ చుట్టుపక్కల ప్రభుత్వ భూముల్లో నిర్మించిన ఇండ్లకు తప్పుడు ఇంటి నంబర్లతో విద్యుత్ మీటర్లు తీసుకున్నట్లు తేలితే వారికి సహకరించిన అధికారులపై ఉన్నత అధికారులకు నివేదిక పంపించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి పువ్వాడ, రేగా

మణుగూరు, ప్రభాతవార్త, మే 29ః

మణుగూరు పట్టణానికి చెందిన కుడితిపూడి వెంకటేశ్వరరావు తల్లిదండ్రులు కుడితిపూడి సాంబశివరావు, పాపమ్మలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందంతో సోమవారం రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావులు తన నివాసానికి వెళ్లి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, దండా రాధాకృష్ణ, కందిమల్ల నర్సింహారావు, చెన్నకేశవులు, మాధవి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కొడుకు చేతిలో తండ్రి హతం

**జఫర్‌గడ్, మే29 ప్రభాతవార్త :**

జఫర్‌గడ్ మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో తండ్రిని కొడుకు అతని కుమారుడు అతని భార్య దాడిచేసి కొట్టడంతో మృతిచెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఓబులాపూర్ గ్రామానికిచెందిన గొలుసుల ఎల్లయ్యకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. కాగా, అందరికి వివాహం జరిగింది. 14గుంటల భూమి విషయంలో తలెత్తిన వివాదం ఒకరి ప్రాణం తీసిందని గ్రామస్తులు తెలిపారు. పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ జరగగా ఎల్లయ్య తన వద్ద ఉండగా అతని చిన్నకుమారుడు కుమార్, కోడలు హేమ, మనుమడు విఘ్నేష్ వెళ్లి వాగుకాలం చేసుకునే అతనిపై రెండురోజుల క్రితం దాడిచేయగా తీవ్రంగా గాయాలు కావడంతో ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ



మృతిచెందినట్లు సీఐ సదన్‌కుమార్ తెలిపారు. పెద్దకుమారుడు చేసిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. కాగా, సభ్యసమాజం రోజురోజుకు మానవ విలువలు మంటగలుస్తున్నాయని, భూములు, డబ్బుల విషయంలో ఒకరినొకరు చంపుకోవడం ఎంతోబాధగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తంచేశారు.

# ప్రైవేటు విద్యాసంస్థల ప్లెక్సీలను హోర్డింగ్ లను తొలగించాలి

**ప్రైవేటు విద్యాసంస్థల గ్రామాల్లో అసత్య ప్రచారాలు**
**అనుమతులు లేని పాఠశాలలను రద్దు చేయాలి**
**ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్**

**మామునూర్ ప్రభాతవార్త మే 29:**

కార్పోరేట్ ప్రవేట్ విద్యాసంస్థల ప్లెక్సీలను వరంగల్ నగరమంతా అసత్య ర్రారంతో ప్రచరింప చేస్తున్న వాటిని తొలగించాలని ఎస్ఎష్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అన్నారు. అనంతరం అతను మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు కాన్వాసింగ్ పేరుతో గ్రామాలలోని విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసపూరిత ప్రచారం చేస్తున్నారు. కొన్ని పాఠశాలలకు అనుమతులు లేకుండా నడుపుతూ ఐఐటి మెడికల్ ఫౌండేషన్ పేరుతో క్లాసులు నిర్వహిస్తున్నామని అసత్య ప్రచారాలతో ఇష్టానుసారంగా గ్రామాల్లో, పట్టణమంతా విస్తరిస్తున్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పేద మధ్య తరగతి వారికి ఇంగ్లీష్ బోధన స్మార్ట్ క్లాసులని ఆశపెట్టి పీడిస్తున్నారని అన్నారు. 2009 విద్య హక్కు చట్టం ప్రకారం 25శాతం పేద పిల్లలకు ఉచిత




చదువు ఊసే లేదని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం తేవాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అనుమతులు లేని పాఠశాల పై విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శశి కుమార్ సోహెబ్ మామూన్ శానవన్ రామ్ సురేష్ అర్జున్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్ ర్యాంకర్ సాయి ఆశ్రిత్‌ను సన్మానించిన జిఎస్ఆర్

**చిట్యాల, మే 29, ప్రభాతవార్త**



మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన శాఖమూరి సాయి ఆశ్రిత్ యూపీఎస్సీ సివిల్స్ లో 40వ ర్యాంకు సాధించారు. ఈమేరకు సోమవారం టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు ఆశ్రిత్‌ను కలిసి శాలువాతో సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా నాయకుడు, చింతకుంట రామయ్యపల్లి సర్పంచ్ ముకిరాల మధువంశీ కృష్ణ, మొగుళ్లపల్లి మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ పోలీనేని లింగారావు తదితరులు ఉన్నారు.

## విఓఎలను అరెస్టు చేయడం అన్యాయం



**కేసముద్రం, మే 29, ప్రభాతవార్త**

తమ డిమాండ్ల పరిష్కారం కొరకు దశలవారీ పోరాటాలు చేస్తున్న విఓఎలను అర్ధరాత్రి వేళలో పోలీసులు అరెస్టులు చేయడం అన్యాయమని విఓఎల సంఘం మండలశాఖ అధ్యక్షుడు కాంచనపల్లి వెంకన్న ఆవేదన వ్యక్తం చేసాడు. కేసముద్రం పోలీస్‌స్టేషన్‌లో పోలీసుల అదుపులో ఉన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. తమ సమ్మెలో భాగంగా ఈనెల 29న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద మహాధర్నా చేపట్టేందుకు ఇచ్చిన పిలుపులో భాగంగా విఓఎలు అక్కడికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారన్నారు. విఓఎలకు కనీస వేతనాలు అమలు చేస్తూ ఉదో ్యగ భద్రత కల్పించాలని చేస్తున్న డిమాండ్‌ను పట్టించుకోకుండా, సమస్యలు పరిష్కరించకుండా అర్ధరా త్రి అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అరెస్ట యిన వారిలో నాలం వెంకన్న, భూక్య నెహ్రూ ఉన్నారు.

## కాచినపల్లి మృత వీరులకు నివాళి




**కొత్తగూడ, మే 29, ప్రభాతవార్త**

కాచనపల్లి మృతవీరుల స్మృతులను స్మరిస్తూ సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ గంగారం, గూడూరు సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలదండలు వేసి విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బూర్కా వెంకటయ్య మాట్లాడుతూ కాచనపల్లి మృతవీరులు ఆనాడు ప్రజలందరికీ భూమి, భుక్తి, దేశవిముక్తి కావాలని గోదావరిలోయ ప్రతిఘటన పోరాట దీర్ఘకాలిక సాయుధ ప్రజా యుద్ధ పందాయే సరైన మార్గమని నమ్మి విప్లవోద్యమంలో పురోగమిస్తు కోటన్న, నంబూరి సీతారామరాజు, నోముల పరశురాములు, చింతా లక్ష్మి, సుశేనలు తమ విలువైన ప్రాణాలను ఆదివాసీ గిరిజన పేద ప్రజల కోసం త్యాగం చేశారని వారు అన్నారు. కాచనపల్లి మృతవీరులు అస్తమించి నేటిక 32 ఏళ్లు గడిచాయి. వారు కలలుగన్న రాజ్యాన్ని నెరవేర్చుకునేందుకు అమరుల స్ఫూర్తితో నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జు దేవేందర్, ఈ శ్రీశైలం, పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పుల్లన్న, నేతకాని రాకేష్, పడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిట్టబోయిన రామచంద్రు, సిద్ధబోయిన జీవన్ తదితరులు పాల్గొన్నారు.




## మనస్థాపంతో వ్యక్తి మృతి

**జఫర్‌గడ్, మే29 ప్రభాతవార్త :**



మండల కేంద్రానికిచెందిన మహ్మద్ మదర్ (48) ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఏఎస్ఐ రాజమౌళి తెలిపారు. వివరాల ప్రకారం జఫర్‌గడ్ మండలకేంద్రానికి చెందిన మదర్ పంక్చర్ కొట్టు పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడని, ఈ క్రమంలో అతని కుమారులు చెప్పిన విధంగా వినకపోవడంతో ఏపనికి వెళ్లకపోవడం, పెండ్లికి వచ్చిన కుమార్తె ఉండడంతో మనస్థాపానికి గురై ఆదివారం గుర్తుతెలియని పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు, చుట్టుపక్కలవారు ఎంజీఎం కుకు తరలించగా చికిత్స పొందుతు రాత్రి మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఈజీఎస్ కూలీలకు పండ్ల పంపిణి



**నెక్కొండ, మే 29, ప్రభాతవార్త**

మండలంలోని అమీన్‌పేట గ్రామంలో సర్పంచ్ గరికపాటి హనుమంతరావు ఊరచెరువులో జరుగుతున్నటువంటి ఈజీఎస్ పనులను సందర్శించి మజ్జిగ, అరటిపళ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉన్నాయి. కావున ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రియాంక వార్డు సభ్యులు మంద యాకయ్య, అనిత, జుంటి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరూరి

**మామునూర్ ప్రభాతవార్త మే 29:**

గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ పరిధిలోని జోగయ్యపల్లి సింగారం గ్రామాలకు చెందిన నలుగురు షాధీముభారక్ లబ్దిదారులకు 4లక్షల 464 రూపాయల విలువ గల చెక్కులను బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్దన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ స్వయంగా పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్ల తల్లిదండ్రులకు భారం కావొద్దనే సీఎం కేసీఆర్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిర్దుతున్నారని ప్రశంసించారు. దేశంలో కల్యాణలక్ష్మి పథకం కింద రూ.లక్ష 116 ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేల ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని అన్నారు. ఈ 45వ డివిజన్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్ రావు, డివిజన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, రైతు భంధు సమితి మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి, డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**-వినతి పత్రం అందించిన పంచాయతీ కార్మికులు**



**మహముత్తారం, మే 29, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీలో పని చేస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్లు, కారోబర్, బిల్ కలెక్టర్‌లు, స్వీపర్స్, ఎలక్ట్రీషియన్స్, వాటర్‌మెన్, డ్రైవర్‌లతో పాటు తదితరుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీ పోరాటాలలో భాగంగా సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద పంచాయతీ వర్కర్లు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీలో పని చేస్తున్న సిబ్బంది మొత్తాన్ని పర్మినెంటు చేయాలని కోరారు. పిఆర్సీ లో నిర్ణయించిన మినిమమ్ బేసిక్‌ను వేతనంగా చెల్లించాలని ఈలోపుగా జీఓ60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600, బిల్ కలెక్టర్, కారోబర్‌లకు రూ.19,500, కంప్యూటర్ ఆపరేటర్‌లకు రూ.22,750వేతనంగా నిర్ణయించాలన్నారు. పంచాయతీ సిబ్బంది వేతనాల కోసం ప్రత్యేక గ్రాంటును కేటాయించి ఆందులో నుండే వేతనాలు చెల్లించాలని కోరారు. అలాగే మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని జీఓ51ని సవరించాలని కారోబర్, బిల్ కలెక్టర్‌లకు స్పెషల్ స్టేటస్ కల్పించి పంచాయతీ అసిస్టెంట్లుగా నామకరణం చేయాలని పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద భీమా సౌకర్యం, 8గంటల పని దినాన్ని అమలు చేసి ఆదివారం, పండుగ సెలవులు, జాతీయ, అంతర్జాతీయ సెలవు దినాలను అమలు చేయాలనే పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్మికులు రాజు, శ్రీనివాస్, రతన్‌సింగ్, సమ్మయ్య, లక్ష్మణ్, నాగయ్య, వెంకటస్వామి, రాజారాం, ఫసి, సారయ్య, దేవేందర్, కొమ్మలి, శ్రీను, గట్టయ్య, ఎల్లక్క, రాజమల్లు, రత్నాకర్ ఉన్నారు.






## రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**-మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**మల్హార్‌రావు, మే 29, ప్రభాతవార్త**
వర్షాలు సమృద్ధిగా పండి పంటలు బాగా పండి రాష్ట్రంలోని రైతులు, ప్రజలు సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మండలంలోని అన్సాన్‌పల్లి గ్రామంలో ఇటీవల ప్రతిష్టించిన శ్రీ భూలక్ష్మి, శ్రీలక్ష్మి బొడ్రాయి పోచమ్మ తల్లు విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు డప్పు కళాకారులతో ఘన స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పలు కుటుంబాలను పరామర్శించారు. ఈకార్యక్రమంలో వారివెంట డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బడితెల రాజయ్య, ఎంపిపి చింతలపల్లి మల్హార్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి, సర్పంచ్ జగన్ నాయక్, శనిగరం రమేష్, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ వర్కర్ల డిమాండ్‌లను నెరవేర్చాలి



**-ఎంపిడిఓ, ఎంపిఓలకు వినతి అందజేత**

**మల్హార్‌రావు, మే 29, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీలో పని చేస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్లు కారోబర్, బిల్ కలెక్టర్స్, స్వీపర్స్, ఎలక్ట్రీషియన్స్, వాటర్‌మెన్, డ్రైవర్‌లతో పాటు తదితర వర్కర్ల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీ పోరాటాలలో భాగంగా సోమవారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నరసింహమూర్తి, ఎంపిఓ విక్రమ్‌లకు రాష్ట్ర పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలిగపు శ్రీకాంత్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం పంచాయతీ వర్కర్స్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా ఎండి అజ్మత్ ఆలీ, మండల అధ్యక్షునిగా కనుకుల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా గానవేన సాగర్, ప్రధాన కార్యదర్శిగా నార శేఖర్, కోశాధికారిగా అజ్మత్ ఆలీ, ముఖ్య సలహదారునిగా విజయగిరి బాపు, ఎండి కమాలోద్దిన్, సంయుక్త కార్యదర్శిగా బడికెల రాజయ్య, అజ్మీర్ పాష, కో-ఆప్షన్‌గా ఇప్ప రవీందర్, కార్యవర్గ సభ్యులుగా తుంగపల్లి సమ్మక్క, అరికెల్ల వీరమ్మ, ఇందారపు రాజయ్య, పింగళి బాపు, దాసారపు సమ్మక్క, దేనవేన జంపయ్య, శనిగరం మహేష్ ఎన్నుకున్నారు.



## నర్సరీని తనిఖీ చేసిన ఎంపిడిఓ

**మహముత్తారం, మే 29, ప్రభాతవార్త**
మడలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సరీని ఇంచార్జ్ ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ సోమవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రామంలోని వరి కళ్లములను తనిఖీ చేసి తేమ శాతాన్ని యంత్రం సహాయంతో గుర్తించారు. రైతులకు వరిధాన్యం లోడ్ కోసం అవసరమైన లారీలను వెంటనే పంపిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బూసి దేవేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గణపాక కిషోర్ పాల్గొన్నారు.

## విఓఏల ముందస్తు అరెస్ట్

**మహముత్తారం, మే 29, ప్రభాతవార్త**



మహముత్తారం మండల విఓఏలు హైదరాబాద్ వెళ్తుండగా మహహుత్తారం పోలీసులు సోమవారం ముందస్తు అరెస్ట్ చేశారు. విఓఏల కనీస డిమాండ్ల పరిష్కారం కోసం వెళ్తుండగా అన్యాయంగా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. విఓఏల డిమాండ్‌లు సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించడం, ఉద్యోగ భద్రత కల్పించడం, రూ.26వేలు కనీస వేతనం చెల్లించడం, సాధారణ భీమా రూ.10లక్షలు కల్పించడం తదితర అంశాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన



**మల్హార్‌రావు, మే 29, ప్రభాతవార్త**
మండలంలోని చిన్నతూండ్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపిఓ గిరి హరీష్ సోమవారం ప్రారంభించారు. గ్రామ సమీపంలోని అటవీ ప్రాతంలో గల బ్లాక్ ప్లాంటేషన్‌లో ఖండిత కందకాలను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలో జాబ్‌కార్డులు ఉన్న ప్రతి ఒక్కరూ ఆజతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వంద రోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గత ఆర్థిక సంవత్సరం రూ.257కూలీ ఉంటే ప్రస్తుతం కొలతల ప్రకారం ఉపాధి పనులు చేస్తే రూ.272 చెల్లించడం జరుగుతుందని వివరించారు. బ్లాక్ ప్లాంటేషన్ ఖండిత కందకాల ద్వారా భూగర్భ జలాలు పూర్తిగా పెరుగుతాయని, వర్షం నీరు నిలిచి మొక్కల ఎదుగుదలకు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీర దేవేందర్, మేట్‌స, ప్రజలు పాల్గొన్నారు.

## కాలిన వరి పంటను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

**మల్హార్‌రావు, మే 29, ప్రభాతవార్త**



మండలంలోని ఎడ్లపల్లి గ్రామ శివారులో రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు వరి పంట దగ్ధం అయిన విషయం తెలిసిందే. కాగా సోమవారం పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌ల ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కాలిన వరి పంట పొలాలను పరిశీలించి రైతులను పరామర్శించారు. కోత దశలో వరి పంట మంటల్లో దగ్ధం కావడం బాధాకరం అని, రైతుల సమస్యలను పార్టీ అధిష్టానం, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, నాయకులు కోట రవి, వాల యాదగిరి రావు, బత్తుల తిరుపతి, సోషల్ మీడియా ఇంచార్జ్ అక్కెనవేని సుమన్, ఉపసర్పంచ్ రాజేశ్వర్ రావు, అక్కెనవేని సమ్మయ్య, రాజబాబు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు సర్పంచ్ ఆశీర్వాదం



**మల్హార్‌రావు, మే 29, ప్రభాతవార్త**
మండలకేంద్రమైన తాడిచర్లలోని ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయంలో సోమవారం జరిగిన ఓ వివాహ వేడుకల్లో తాడి చర్ల సర్పంచ్ సుంకరి సత్యనారాయణ దంపతులు హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన వధూవరులైన ఆకుల ఓంకార్-సంపూర్ణలను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలు పండుగలా నిర్వహించాలి

**-ఎంపిపి జినుగు అనిమిరెడ్డి**



**రాయపర్తి, జూన్ 29, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పండగల నిర్వహించాలని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఇది ఒక మరచిపోలేని మైలురాయి అని స్వరాష్ట్రంలో సుపరిపాలన కేసిఆర్‌కే ప్రత్యేకం అన్నారు. అసాధ్యమనుకున్న రాష్ట్రాన్ని సాధించి సుపాధ్యం చేసిన సీఎం కేసిఆర్, రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలను ఓ పండగలా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రావతరణ జరిగి పదేండ్లు పూర్తయిన సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. పండుగ వాతావరణంలో రోజుకో కార్యక్రమం చొప్పున జూన్ 2 నుండి మొత్తం 21 రోజుల పాటు తెలంగాణ సాధించిన విజయాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి రోజు ఒక రంగానికి ప్రాధాన్యం కల్పించారని ప్రజలకు తెలిపేలా నిర్వహించాలని కోరారు. రాష్ట్రవతరణ దశాబ్ది ఉత్సవాలు పల్లె పల్లెనా జరగాలని, ఆయా గ్రామాల్లో ప్రభుత్వం ఖరారు చేసిన 23 రోజుల పాటు ప్రణాళిక బద్దంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జి.కిషన్, ఎంపివో తుల రామ్మోహన్, ఏఈవో హిమబిందు, సర్పంచ్ గూడెల్లి శ్రీలత శ్రీనివాస్, ఎంపిటిసి చినెక్కొండ రంజిత వీరస్వామి, బద్దం రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**పర్వతగిరి, మే 29, ప్రభాతవార్త**

పర్వతగిరి ఆదర్శ పాఠశాలలో 6, 7, 8, 9, 10 తరగతులలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఆన్‌లైన్‌లో అప్లై చేయకపోయిన వెంటనే నేరుగా పాఠశాలకు వచ్చి టిసి స్టడీ సర్టిఫికేట్‌తో అడ్మిషన్ పొందవచ్చని అదేవిధంగా పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు ఇంటర్మీడియట్ అడ్మిషన్ కొరకు ఆన్‌లైన్‌లో అప్లే చేసుకోవాలని అన్‌లైన్‌లో అప్లే చేయడానికి చివరి తేది మే 30. పదవ తరగతి పూర్తయిన విద్యార్థులకు పాఠశాలకు వస్తే ఆన్‌లైన్‌లో ఉచితంగా ఆప్లే చేస్తారని ప్రిన్సిపాల్ పి.వి.వి గణేష్‌కుమార్ తెలిపారు.



## ఆర్ఎంపి, పిఎంపి వేల్ఫేర్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా రాజు

**కాటారం, మే 29, ప్రభాతవార్త**

తెలంగాణ ఆర్ ఎంపి, పిఎంపి వేల్ఫేర్ అ సోసియేషన్ జ యశంకర్ భూ పాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రసి డెంట్‌గా కా టారం మ ండలంలోని ఇబ్ర హీంపల్లికి చెందిన యం.రాజును నియమించినట్లు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈమేరకు జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ నియామక ఉత్తర్వులను అందజేసినట్లు వెల్లడించారు. ఈసందర్భంగా నియామకమైన రాజు మాట్లాడుతూ..జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా నియమించిన రాష్ట్ర కమిటీ నాయకులకు, జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్, జిల్లాలోని 11మండలాల అధ్యక్ష, కార్యదర్శులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ



**రాయపర్తి, మే 29, ప్రభాతవార్త**

మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు క్రీస్తు.శే.గుండె రామస్వామి, తొర్రూర్ మాజీ మున్సిపల్ కమిషనర్ గుండె బాబు సోదరుడు గుండె చిరంజీవి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించగా సోమవారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, స్థానిక సర్పంచ్ కర్ర సరితరవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్, ఉపసర్పంచ్ కొమ్ము రాజు, బిఆర్ఎస్ మండల పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పెండ్లి వెంకన్న, వార్డు సభ్యులు పెండ్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ వైన్స్ పై చర్యలు తీసుకోవాలి:ఎన్‌హెచ్‌ఆర్‌సి

**పర్వతగిరి, మే 29, ప్రభాతవార్త**



మైనర్ పిల్లలకు మద్యం విక్రయించిన పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహ వైన్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమర్ రైట్స్ పర్వతగిరి మండల కమిటీ వర్ధన్నపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పలు పత్రిక వార్త కథనాల ఆధారంగా ఈ ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్‌హెచ్‌ఆర్‌సి కమిటీ మండల అధ్యక్షుడు గారే జయరాజ్, ప్రధాన కార్యదర్శి జేరిపోతుల వంశీకృష్ణ తెలిపారు. మైనర్ విద్యార్థులకు మద్యం అమ్మడాన్ని తీవ్రంగా పరిగణించాలని పర్వతగిరి మండలంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ వారిని కోరారు.


## ట్రస్ట్ బోర్డు అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా తోట కోటేశ్వర్

**కాటారం, మే 29, ప్రభాతవార్త**



మున్నూరు కాపు సం ఘం కాళేశ్వరంలోని నిత్య అన్నదార సత్రం ట్రస్ట్ బోర్డు అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా తోట కోటేశ్వర్‌ను నియమించినట్లు సోమ వా రం ప్రకటనలో పేర్కొన్నా రు. అదేవిధంగా ట్రస్ట్ బో ర్డు కమిటీని నియమించినట్లు తెలిపారు. అకౌంట్స్ కమిటీ సభ్యులుగా యద క్రాంతి, దొడ్డ రాజ్ కుమార్, ఏలువకు అజయ్, తోట రాజు, తోగరి రిషి, ఇమి మ్రిడిశేటి మహేష్, పెరక చంద్రమోహన్‌లు కమిటీ సభ్యులుగా నియమి తులైనట్లు వెల్లడించారు.

## కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపిడిఓ



**మహాముత్తారం, మే 29, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని నల్లగుంల మీనాజీపేట, రేగులగూడెం, మహాముత్తారం గ్రామ పంచాయతీలలోని ఐకేపి, పిఏసిఎస్ వరి కొనుగోలు కేంద్రాలను ఇంచార్జ్ ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ తనిఖీ చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నల్లగుంట మీనాజీపేట, రేగేలగూడెం, బోర్లగూడెం గ్రామ పంచాయతీల నర్సరీలను తనిఖీ చేసి తగు సూచనలను ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఈసీ శ్రీకాంత్ గౌడ్, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ అనిల్ రెడ్డి, రేగులగూడెం సర్పంచ్ దేవేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మండల రాజిరెడ్డి, పిఏసిఎస్ సిఈఓ శ్రీధర్ గౌడ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-అడవిముత్తారం ఎస్ఐ సుధాకర్ దాసరి**



**మహాముత్తారం, మే 29, ప్రభాతవార్త**

జూన్ 10న జరగబోవు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మహాముత్తారం(అడవి ముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి మండల ప్రజలకు సూచించారు. క్షణికావేశంలో ఎవరైన కొట్టుకున్న, తిట్టుకున్న, భూతగాదాలున్న అట్టి కేసులను రాజీ చేసే విధంగా కోర్టులో పరిష్కరించుకోవాలని తెలియజేశారు. కావున ఇట్టి అవకాశాన్ని ఇరు వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఎంపిడిఓ

**కాటారం, మే 29, ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అంకుషాపూర్, కొత్తపల్లి, ప్రతాపగిరి, గుమ్మళ్లపల్లి గ్రామాలలోని వరి కొనుగోలు కేంద్రాలను కాటారం ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా ధాన్యంను లారీల ద్వారా తరలించేలా ఎంపిడిఓ చర్యలు చేపట్టారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సమస్యలు తలెత్తకుండా ధాన్యం తరలించడం జరుగుతుందని తెలిపారు. వారివెంట పిఏసిఎస్ సిబ్బంది, స్థానిక రైతులు తదితరులు ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



**నర్సంపేట, మే 29, ప్రభాతవార్త**

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బోంపెల్లి దేవేందర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి, మున్సిపాలిటి ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. సోమవారం నర్సంపేట మార్కెట్ ఐకేపి కేంద్రాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నెల రోజుల నుండి వరి ధాన్యం ఐకేపీ కేంద్రాలకు వస్తున్నప్పటికి, ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనడం లేదని అన్నారు. వాతావరణ పరిస్థితులు మారుతూ ఉండటంతో వర్షం పడితే తమ పరిస్థితి ఏంటని రైతులు బాదపడుతున్నారని అన్నారు. వరి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయకుంటే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ముల్కల వినోద సాంబయ్య, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, నర్సంపేట బ్లాక్ అధ్యక్షురాలు ఆడెపు రమ, మహిళా నాయకురాలు రజిత, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల ప్రతాప్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్, నర్సంపేట కిసాన్ సెల్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, దుగ్గొండి కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలను విస్తృతపరిచేందుకే రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు




**నర్సంపేట, మే 29, ప్రభాతవార్త**

రాష్ట్రంలో వర్గ సామాజిక జమిలి పోరాటాలను విస్తృత పరిచేందుకే ఎంసిపిఐ(యు) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జూన్ 4, 5, 6 వ తేదిల్లో నర్సంపేటలో నిర్వహిస్తున్నట్లు ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. జూన్ 4న నర్సంపేట పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి పాతరామ్‌రాజ్ టాకీస్ గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు దానికి ముఖ్య అతిథులుగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ కేరళ ప్యానల్ స్పీకర్, ఎమ్మెల్యే కేకే రేమ, ఏపి తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కాటం నాగభూషణం, గాదగోని రవి, వల్లెపు ఉపేందర్‌రెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పాలకుల విధానాల మూలంగా పెరిగపోతున్న నిత్యవసర వస్తువుల ధరలు కనీస అవసరాలు తీర్చుకోలేని పేదల సంఖ్య దారుణంగా పెరిగిందని ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే కొత్త కొత్త హామీలతో ప్రజలను మభ్యపెట్టి మళ్లీ ఎన్నికల్లో ఓట్లు దండుకొని అధికారాన్ని కాపాడుకోవాలని మతోన్మాద బిజెపి నియంతృత్వ బిఆర్ఎస్ ప్రయత్నిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భారీ ప్రదర్శన బహిరంగ సభలను ప్రజలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, డివిజన్ కార్యదర్శి మహమ్మద్, రాజాసాహెబ్, సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు జన్ను రమేష్, గాజుల వెంకటయ్య, అల్లి సాబ్ సురేందర్, జమున తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మంపేటలో ద్వజస్థంబానికి ప్రత్యేక పూజలు

**- జలాభిషేకం చేసిన మహిళలు**



**దుగ్గొండి, మే 29, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో యోగానంద లక్ష్మినర్సింహస్వామి దేవస్థానంలో ద్వజస్థంబ పున:ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం రెండో రోజు ప్రజలు సు:ఖ సంతోషాలతో పిల్లాపాపలు చల్లంగా ఉండాలని వేదపండితులతో పూజలు నిర్వహించారు. ద్వజకుంబారాదణ, నిత్యాపూర్ణాహుతి, తీర్ధ ప్రసాద గోష్టి, నిత్యహోమం, మూలమూర్తి హోమం, ద్వజస్థంబానికి మహిళలు జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోడెం విద్యాసాగర్, పూజారులు ఆనందకుమారచార్యులు, అరుణ్‌కుమార్, శ్రీహరి, హర్షవర్ధన్, ఆదిత్య, అభిరామ్, శ్రీహరి, రామ్‌చరణ్, రాము, భరద్వాజ్, రామ్‌చరణ్, పాలడుగుల రాజేందర్, సొడారపు శోభన్‌బాబు, సొడారపు రాజు, తోటకూరి శ్రీనివాస్, శ్రీరాముల సంపత్, గంగాడి అశోక్‌రెడ్డి, యుగేందర్, నాగరాజు, దాసి నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫలితాల విడుదలపై హర్షం వ్యక్తం చేసిన ఎబిఎస్ఎఫ్



**నర్సంపేట, మే 29, ప్రభాతవార్త**

ఐదవ తరగతి పరీక్షా ఫలితాలపై ఇచ్చిన ఫిర్యాదులకు అధికారులు స్పందించి వెంటనే పరీక్షా ఫలితాలు విడుదల చేయడం పట్ల ఎబిఎస్ఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఐదో తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల చేయాలని ఎబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మొన్న వరంగల్ రీజనల్ కోఆర్డినేటర్ ద్వారా, ట్విట్టర్ ద్వారా సాంఘీక సంక్షేమ గురుకులాల కార్యదర్శి డా.రోనాల్డ్‌రాస్‌కు వినతిపత్రం అందించక సమస్యపై స్పందించి నేడు ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల చేసినందుకు ఎబిఎస్ఎఫ్ సంఘం తరుపున సాంఘీక సంక్షేమ గురుకులాలో కార్యదర్శి డా.రోనాల్డ్‌రాస్, ఓఎస్‌డి చంద్రకాంత్‌రెడ్డికి సర్వేశ్వర్‌రెడ్డి, వరంగల్ జిల్లా ఆర్సీ వోకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.




## పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి



**చెన్నారావుపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) అనుబంధం చెన్నారావుపేట మండలంలో కంచ దూడయ్య అధ్యక్షతన ఎంపిడివో ఈ.భారతికి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 30 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న ఇప్పటి వరకు పర్మినెంట్ నోచుకోకపోవడం చాలా దారుణమని రాష్ట్ర ప్రభుత్వం మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం తీసుకొచ్చాక గ్రామపంచాయతీలలో పనిభారం పెరిగిందని ఆదివారం పండుగ సెలవులు లేకుండా ప్రతి రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు పనులు చేయిస్తున్నారని దానికి తగిన విధంగా వేతనాలు పెంచడం లేదని కొత్త పీఆర్సీ రాష్ట్రంలో ప్రకటించాక అన్ని తరగతుల ఉద్యోగులకు వేతనాలు పెంచారు కానీ గ్రామ పంచాయతీ కార్మికులకు వివక్ష చూపుతూ వేతనాలు పెంచలేదని రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు కొత్త పీఆర్సీ ప్రకారం 19 వేల రూపాయల కనీస వేతనాలు అమలు చేయాలని, 51 జీవో సవరణ చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇచ్చి పదోన్నతి కల్పించాలని ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు ఆదివారము, పండుగ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుసుమ సురేష్, బొక్కల శ్యామ్‌కుమార్, భూక్య లింగన్న, ఎం.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలి



**చెన్నారావుపేట, మే 29, ప్రభాతవార్త**

మండలంలో ప్రభుత్వ భూమిని కాపాడి నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ చెన్నారావుపేట ఎమ్మార్వోకి సిపిఎం పోరాటాల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సిపిఎం చెన్నారావుపేట మండలం కార్యదర్శి లింగగిరి గ్రామంలో సర్వే నెంబర్ 289లో 69 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండాలని, కొంత మంది వ్యక్తులు ఆక్రమించాలని ఆయన అన్నారు. ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని అసైన్డ్ భూమి పట్టా చేసుకున్న పట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని పేదలకు పంచి వారికి ఇంటి స్థలాలు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించి చర్య తీసుకోకపోతే ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు ముగ్గురోజు శారద తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**-మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జి ఇరుగు పైడి మాదిగ**




**గోవిందరావుపేట ప్రభాతవార్త:** ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జి ఇరుగుపైడి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పసర గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఎంఎస్పి పార్టీ అనుబంధ సంఘాల మండల ఇన్చార్జి పేరాల బలరాం అధ్యక్షతన ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ మండల అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎంఎస్పి ములుగు జిల్లా ఇన్చార్జి ఇరుగుపైడి, ఎంఎస్పి ములుగు జిల్లా సీనియర్ నేత మడిపల్లి శ్యాంబాబులు హాజరై మాట్లాడారు. ముందుగా వరంగల్ జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం ఇరుగుపైడి, మడిపల్లి శ్యాంబాబుల మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం సుదీర్ఘ కాలంగా నడుస్తున్న ఉద్యమం కీలక దశకు చేరుకుందని అన్నారు. ఈ సభను విజయవతం చేయడానికి ములుగు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం నుండి మాదిగ, ఉప కులాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి, ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు తిక్క దుర్గారావు, తోకల రాంబాబు, పసుల భద్రయ్య, ఎనిగందుల మొగిలి, నీలాల మల్లేష్, మునిగాల సాంబయ్య, అనిల్, తిప్పనపల్లి చింటూ, కోతి సుధాకర్, వేల్పుల సందీప్, సుంచు రాజేష్, సుంచు యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## లెజెండరీ అవార్డు అందుకుంటున్న రేలా విజయ్



**ములుగు రూరల్ ప్రభాతవార్త:** ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన జానపద కవి గాయకుడు రేలా విజయ్ లెజెండరీ అవార్డు అందుకున్నారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ నగరంలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వారు నిర్వహించిన లెజెండరీ అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమంలో ములుగు మండలం జగ్గన్నపేట గ్రామానికి చెందిన జానపద కవి గాయకులు రేలా విజయ్ సామాజిక చైతన్య గీతాలు, జానపద గీతాలు, రచనలు, సేవా రంగంలో సుమారు 30 సంవత్సరాల నుండి కళా రంగంలో కొనసాగుతున్నందున వారి రచనలను, సాహిత్యాన్ని అభినందిస్తూ అతి చిన్న వయసు నుండి సామాజిక చైతన్య గీతాలతో ప్రజల్లో మమేకమవుతు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ప్రతిభను గుర్తించి విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ లెజెండరీ అవార్డు ప్రకటించింది. లెజెండరీ అవార్డు శక్తి భోగదాస్ పీఠాధిపతుల తమిళనాడు వారిచే అందుకునాక్నరు. ఈ సందర్భంగా సహచర కవులు, కళాకారులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, స్నేహితులు, విజయ్‌ని అభినందించారు.

## కన్నాయిగూడెం రైతులకి సూచనలు చేసిన ఎస్సై సురేష్



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** సోమవారం కన్నాయిగూడెం ఎస్ఐ సురేష్ ప్రతిక ప్రకటన ద్వారా రైతులకి పలు సూచనలు చేయడం జరిగింది. మండలంలోని పలు గ్రామాల్లో రైతులు ఎక్కువగా పాలిథిన్ కవర్ ద్వారా మిర్చి సాగు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మిర్చి సాగు అనంతరం రైతులు తమ పాలిథిన్ కవర్లను చేనుల్లో కాల్చి వేయడం జరుగుతుందని దీంతో పక్కనే ఉండే ఇతర రైతుల యొక్క పంటలు వ్యవసాయ సామాగ్రికి నిప్పురవ్వలు అంటుకుని రైతులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. అలా నష్టం జరిగిన యెడల నిప్పు పెట్టిన రైతులు శిక్షాహార్హులు కావడం జరుగుతుందని, చట్టరీత్యా నేరం అవుతుందని తెలిపారు. గ్రామాలకి దూరంగా, ఇంటి పరిసరాలకి దూరంగా పాలిథిన్ కవర్లను తగలపెట్టాలని ఎస్ఐ సురేష్ రైతులను సూచించడం జరిగింది. రైతులు మిర్చి పంటను తగలపెట్టే ముందు జాగ్రత్తగా చేను వద్దనే కాపలా ఉండాలని పలు సూచనలు చేయడం జరిగింది. నిప్పు రవ్వల వలన రైతుల పంటతోపాటు రైతులకు ఉపయోగకరమైన ల్యాడర్లు, ప్లాస్టిక్ పైపులు, మోటార్లు, సెక్షన్ పైపులు కాలిపోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్లాస్టిక్ వ్యర్థాలను తగలబెట్టడం వల్ల పర్యావరణ నష్టంతో పాటు అవి పూర్తిగా కాలిపోకుండా భూమిలోనే ఉండి వర్షపు నీటిని భూగర్భంలోకి పోకుండా అడ్డుపడటం జరుగుతుందని, పైగా పూర్తిగా కాలిపోని ప్లాస్టిక్ వ్యర్థాలు వర్షాలకి కొట్టుకుపోయి గోదావరి నదిలో కలవడం జరుగుతుందని, దీనితో అదే నీళ్లను మనం త్రాగడంతో అనారోగ్య సమస్యల వచ్చే అవకాశం ఉందని, పర్యావరణ నష్టము జరిగే అవకాశం ఉందని, మండలంలోని రైతులకు ఎస్ఐ సురేష్ పలు సూచనలు చేయడం జరిగింది.

## జడ్పీ చైర్మన్‌ను కలిసిన బిఆర్ఎస్ యూత్ నాయకులు



**ములుగు, మే 29, ప్రభాతవార్త :** ఇటీవల నూతనంగా నియమితులైన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన కోగిల మహేశ్, బాడిశ నాగ రమేష్‌లు సోమవారం హన్మకొండలో బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తమపై ఎంతో నమ్మకంతో యూత్ అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ములుగు జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు. ఉద్యమకారులను గుర్తించే పార్టీ ఏదైనా ఉందంటే అది బిఆర్ఎస్ పార్టీయే అని, ప్రతి నాయకుడు కార్యకర్తలను కలుపుకొని పోవాలని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలో ములుగు గడ్డమీద గులాబీ జెండా ఎగురవేసే దాకా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని తెలిపారు. ఈ కర్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, కొత్తగూడ మండల పార్టీ అధ్యక్షులు వేణు, ములుగు మండల యూత్ అధ్యక్షులు బైకానీ సాగర్, మంగపేట యూత్ అధ్యక్షులు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పూజారి గూడెం గ్రామసభను వేయాలి



**ములుగు, మే 29, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు వెంకటాపురం (పూజారిగూడెం) గ్రామంలో పీసా గ్రామ సభను వాయిదా వేయడంతో సోమవారం ఆందోళన కార్యక్రమం చేపట్టి జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్యకు వినతి పత్రం అందజేశారు. ఇసుక సొసైటీ గ్రామ సభను వాయిదా వేయకుండా వెంటనే జరిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు యాసం రాజు మాట్లా డుతూ వెంకటాపురం మండలం రామచంద్రాపురం గ్రామపంచాయతీ పరిధిలోని అంకన్నగూడెం పీసా క్లష్టర్ పూజారి గూడెం పీసా గ్రామసభ అర్హత కలిగిన శ్రీ కొమ్మలమ్మ గిరిజన ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు మ్యూచువల్ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కు సంబంధించిన సొసైటీ ఈ నెల 27 వ తేదీన జరగాల్సిన గ్రామసభను అధికారులు వాయిదా వేయడం అమానుషమని అన్నారు. ఉన్నతాధికారుల సమాచారం మేరకు శనివారం స్థానిక పాఠశాల ఆవరణలో గిరిజనులు చేరుకొని అధికారుల కోసం ఎదురు చూస్తుండగా ముందస్తూ సమాచారం లేకుండానే గ్రామసభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారని ఆయన తెలిపారు.

## రమణక్కపేటలో అంగరంగ వైభవంగా స్వయంభు శ్రీమల్లికార్జున స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:** ములుగు జిల్లా మంగపేట మండలం రమణక్కపేట గ్రామంలో విజయరావుపేట కాలనీలో గుట్టపై వెలసిన స్వయంభు శ్రీ మల్లికార్జున స్వామివారికి నూతనంగా ఆలయాన్ని నిర్మించడం జరిగింది. ఆలయంలో సోమవారం రోజున వేదమంత్రోత్సవాల నడుమ, భక్తుల హర హర మహాదేవ శంభో శంకర అనే నామ స్మరణలతో, డోలు సన్నాయి వాయిద్యాల నడుమ గుట్టమీద నుండి శివలింగాన్ని తీసుకువచ్చి నూతనంగా నిర్మించిన ఆలయంలో ప్రతిష్టాపించడం జరిగింది. శివలింగాన్ని ప్రతిష్టాపించడానికి ముందు గుట్ట మీద నుండి శివలింగాన్ని తీసుకువచ్చి రమణక్కపేట గ్రామం మొత్తం స్వామివారిని ఊరేగించడం జరిగింది. అనంతరం స్వామివారికి కళ్యాణ మహోత్సవాన్ని జరిపి, ఆలయంలో ప్రతిష్టాపించడం జరిగింది. ఈ యొక్క శివలింగ ప్రతిష్టాపన మహోత్సవానికి రమణక్కపేట గ్రామప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వందల సంఖ్యలో పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధిపై గ్రామస్థాయిలో చర్చ జరగాలి



మహబూబాబాద్, మే29, ప్రభాతవార్త

గత ప్రభుత్వాలు ప్రజలకు చేసిన అభివృద్ధి, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దశాబ్దికాలంలో చేపట్టిన అభివృద్ధిపై గ్రామస్థాయిలో చర్చ జరగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లాకలెక్టర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై అధికారులతో సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే అభివృద్ధి వేగవంతంగా జరిగిందన్నది వాస్తవమన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లో అవగాహనపరిచేందుకు దశాబ్ది ఉత్సవాలు చేపట్టడం జరిగిందన్నారు. నాడు 9గంటల విద్యుత్‌మాత్రమే ఉండేదని, అదికూడా నాణ్యతలేమి లోవోల్టేజితో మోటార్లు కాలిపోయే పరిస్థితి ఉండేదని, నేడు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో 24గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్‌ను రైతాంగానికి అందిస్తున్నామన్నారు. రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 70వేల ఎకరాల పోడుభూమి పంపిణీకి ఏర్పాట్లు చేపట్టగా జిల్లాలో 20ఎకరాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. నాటి పోరాటాల ఫలితంగానే సంక్షేమ ఫలాలు పొందగలుగుతున్నామని, నేటి తరానికి తెలియజేయాలన్నదే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో చేపట్టే కార్యక్రమాలు పండుగలా చేపట్టాలని సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలన్నారు. నాడు త్రాగునీరు లేక అల్లాడిపోయేవారమని రోడ్లపై ధర్నాలకు దిగేవారమని నేడు మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి త్రాగునీరు ఇచ్చిన ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. జూన్ 2నుండి 22వ తేదీ వరకు చేపట్టే ప్రతి కార్యక్రమం పండుగ వాతావరణంలో చేపడుతామన్నారు. నియోజకవర్గ శాసనసభ్యుల సహకారం తీసుకుంటామని ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా అధికారుల సమన్వయంతో ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జెడ్పిచైర్మన్ ఆంగోతు బిందు, అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్‌లు పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, రామచంద్రయ్య, జెడ్పిటిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి బస్టాండ్ కూల్చివేత



చెన్నారావుపేట, మే 29, ప్రభాతవార్త

రోడ్డు విస్తీర్ణం పేరుతో ఆర్టీసి బస్టాండు కూల్చివేతకు గురైన సంఘటన చెన్నారావుపేట మండల కేంద్రంలో సోమవారం నెలకొంది. ఇటీవలే మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. వెడల్పు 50 ఫీట్ల చొప్పున రోడ్డు మంజూరి కాగా గ్రామ పంచాయతీ 40 ఫీట్లు తీర్మాణించింది. దీనిపై స్థానికులు కొంత మంది అన్యాయం జరుగుతుందంటూ వేడుకున్నారు. దీంతో తొలుత 35 అని తర్వాత 38 ఫీట్ల వెడల్పుతో పనులు నిర్వహిస్తున్నారు. కాగా సోమవారం మధ్యాహ్నం రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా బస్టాండును సదరు వ్యక్తులు నేలకూల్చారు. బస్టాండులో గదితో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం రేకులతో కూడిన బస్టాండ్ నేలమట్టం అయ్యాయి. సుమారు 70 ఏండ్ల క్రితం నర్సంపేట ఆర్టీసి డిపో వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బస్టాండు నిర్మాణం చేపట్టారు. ఈ బస్టాండు ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉండేది. అలాంటి బస్టాండు నేలకూలడంతో నాటి ఆనవాళ్లు లేకుండా పోయాయి.

### అనుమతి లేకుండా కూల్చివేశారు...
### ఆర్టీసి డిపో మేనేజర్ విజయమాధురి

కాగా తమ బస్టాండును ఎలాంటి అనుమతి లేకుండానే తొలగించి కూల్చివేశారని డిపో మేనేజర్ విజయమాధురి, అడ్మినిస్ట్రేషన్ అధికారి రాజాబాబులు విలేకరులతో పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న ఆర్టీసి అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. కనీసం సమాచారం ఇవ్వకుండానే కూల్చివేయడం అన్యాయమంటున్నారు. దీంతో బస్టాండు కోల్పోయి ప్రయాణికులకు నీడ లేకుండా పోయిందన్నారు. అంతేగాక దీనికి హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ బాధ్యులు సుందరంగా తీర్చిదిద్దిన డబ్బు వృదా అయిందన్నారు. దీనిపై సంబంధిత రెవిన్యూ, పోలీసులు, సర్పంచ్, కాంట్రాక్టర్‌ను అడిగినా కూల్చిన విషయం తమకు తెలియదని అంటున్నారన్నారు. ఇలా ప్రజలకు ఉపయోగపడాల్సిన ఆస్తిని కూల్చడం సరికాదంటున్నారు. దీనిపై తాము సంబంధిత పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# అకౌంట్లు తెరువమన్నారు... లోన్లు ఇవ్వడం మరిచారు..!

నర్సంపేట,మే 29, ప్రభాతవార్త

ఎస్‌బిఐ బ్యాంక్ నుంచి తమ బ్యాంకు అయిన యూనియన్ బ్యాంకుకు ఖాతాలు మార్చుకుంటే పర్సనల్ లోన్లు ఇస్తామని చెప్పిన యూనియన్ బ్యాంక్ అధికారులు తీరా ఖాతాలు మార్చుకోవడం పూర్తయ్యాక లోన్లు ఇవ్వడంలో కొర్రీలు పెడుతున్నారని ఆర్టీసి కార్మిక నాయకులు ఒరుగంటి కొమ్మాలు, కుమారస్వామి, సంపత్, సాంబయ్యలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కాలం నుంచి తమకు ఎస్‌బిఐ బ్యాంకులో ఖాతాలు ఉండేవని వారి నుంచే వ్యక్తిగత లోన్లు తీసుకునే వారిమన్నారు. కాగా ఇటీవల కాలంలో యూనియన్ బ్యాంక్ అధికారులు తమ డిపోకు వచ్చి మీకు పర్సనల్ లోన్లు ఇస్తామని మీ అకౌంట్లను ఎస్‌బిఐ నుంచి యూనియన్ బ్యాంకుకు మార్చుకోమని చెబితే అందరం నమ్మి ఎస్‌బిఐ బ్యాంకులో కొద్దిపాటి అప్పులు ఉంటే క్లియర్ చేసుకొని యూనియన్ బ్యాంకులో ఖాతాలు ఓపెన్ చేశామన్నారు. పర్సనల్ లోన్లు అడిగితే సరికి సివిల్ డౌన్ ఉందని, సివిల్ లేకుంటే లోన్లు ఇవ్వమని చెబుతున్నారని అన్ని క్లియర్‌గా ఉన్నవారికి ఇద్దరిని షూరిటీగా పెట్టుకొని కొంత మందికి మాత్రమే లోన్లు ఇచ్చారన్నారు. ఎస్‌బిఐ బ్యాంకు మాత్రం ఎలాంటి శరతులు పెట్టకుండా సాలరీ అకౌంట్ మీద లోన్లు ఇచ్చే వారని ఇప్పుడు యూనియన్ బ్యాంకు వారు సూపర్ సాలరీ అని, సివిల్ డౌన్ అని సాకులు చెబుతూ పర్సనల్ లోన్లు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా తమ ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పర్సనల్ లోన్లు ఇవ్వాలని కోరుతున్నారు. తమకు వేతనాలు తక్కువ అని బ్యాంకు లోన్లు లేకుంటే కొన్ని అవసరాలు తీరని పరిస్థితి ఉన్నందున యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ ఎండీలు చొరవ తీసుకొని తమకు ఎలాంటి శరతులు లేకుండా లోన్లు మంజూరి చేయాలని వేడుకుంటున్నారు.

# వైభవోపేతంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి

## నగర మేయర్ గుండు సుధారాణి కమీషనర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

దశాబ్ది ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహించుటకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి మున్సిపల్ కమీషనర్ షేక్ రిజ్వానా పాషా అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై కమీషనర్ షేక్ రిజ్వానాబాషా అధ్యక్షతన బల్దియాలోని అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా మేయర్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రకారం అంకితభావంతో కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. జూన్ 2న అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ వారిని నివాళ్లర్పిస్తూ ప్రారంభమయ్యే ఉత్సవాలు జూన్ 22 అమరవీరుల సంస్మరణ సభ, అమరవీరుల స్థూపం ఆవిష్కరణతో ముగుస్తున్నట్లు తెలిపారు. ఆయా రోజు వారి కార్యక్రమాల నిర్వాహణకు హన్మకొండ, వరంగల్ జిల్లాల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బల్దియా అదనపు కమీషనర్ రవీందర్‌యాదవ్, ఎస్ఇలు ప్రవీణ్‌చంద్ర, కృష్ణారావు, సిహెచ్‌వో శ్రీనివాసరావు, సిఎంహెచ్‌వో రాజేష్, ఆర్ఎఫ్‌వో పాపయ్య, సీపీ వెంకన్న, డీసీ జోనా, ఈఈలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# మానుకోట తెలంగాణ అమర వీరుల స్థూపంసాక్షిగా తెలంగాణ ద్రోహులను రాజకీయ ద్రోహులను తరమి కొడుకొడదాం

## తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్



ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

మానుకోటలో తెలంగాణ అమరవీరుల స్థూపంను ఏర్పాటు చెయ్యగా సోమవారం కోదండరాం అవిష్కరించారు. ఇదే రోజు తెలంగాణ రాష్ట్ర అదివాసీ చైర్మన్ టిపిసిసి అదికారప్రతినిది డాక్టర్ బెల్లయ్యనాయక్ అమరవీరుల స్థూపం వద్ద ప్రతిజ్ఞ చేశాడు చేయించాడు.తెలంగాణ రాష్ట్ర సాధనకోసం తమ నిండుప్రాణాలను బలిదానం చేసిన అమరులకు జోహార్లు అర్పిస్తూ వారి అశయాలను ముందుకు తీసుకుని పోతామని,మానుకోట తెలంగాణ అమరవీరుల స్థూపం సాక్షిగా తెలంగాణ ద్రోహులను రాజకీయంగా సమాదిచేసి అమరుల అశయాలను సాదిస్తామని ప్రతిజ్ఞ తానే చేస్తూ తెలంగాణ వాదులతో చేయించాడు.ఈ సందర్బంగా బెల్లయ్యమాట్లాడుతూ అమర వీరుల శవాలమీద పునాదిరాళ్ల వేసి పామ్ హౌస్‌లు .ఆఫీసులు కార్యాలయాలు ,భవనాలు కట్టుకుంటూ అమరవీరుల కుటుంబాలను అదుకోకుండా పబ్బంగడుపుతున్న కెసిఆర్ కి బుద్దిచెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు.అవినీతి నీతి భూకబ్జాలపాలన పోవాలి అంటే మరోసారి మానుకోట రాళ్ళ స్పూర్తిగా మరో ఉద్యమానికి సిద్దం కావాలని కోరారు.నాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గోన కుండా ఉద్యమద్రోహులు తెలంగాణ పార్టీలో చేరి మంత్రులు ఎమ్మెల్యేలు అయ్యి ప్రజలను పట్టిపీడిస్తున్నారని అన్నారు.ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో మాజీజెడ్‌పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు,10వార్డు కౌన్సిలర్ భూక్యాశ్రీను,ఎస్టీసెల్ రాష్ట్ర ప్రదానకార్యదర్శి వెంట్‌నాయక్,ఓబిసిటౌన్ అద్యక్షులు లింగాల వీరభద్రం,మైనార్టీ సెల్ జిల్లా నాయకులు కలీం,కాంగ్రెస్‌పార్టీ మండలనాయకుడు యుగేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆప్తోమెట్రిస్ట్ బీరెల్లి సురేష్‌కు డాక్టరేట్

## లక్ష్మీదేవిపేట గ్రామస్థుల హర్షం



వెంకటాపూర్, మే 29, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన బీరెల్లి సురేష్ ఆప్తోమెట్రిస్ట్ (కంటి చూపు పరిశోధన నిపుణుడు) గా సేవలందించినందుకు గాను హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సమరిటాన్ థియోలాజికల్ సెమినరీ ఇంటర్నేషనల్ చారిటబుల్ సంస్థ ఫౌండర్ హెచ్ఆర్‌ఉ ఆర్టీ బిషప్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 2012 నుంచి ఇప్పటి వరకు సేవా రంగంలో విశేషంగా పనిచేసిన వారిని గుర్తించిన చారిటబుల్ సంస్థ సురేష్‌కు డాక్టరేట్ అందించి అందించి సత్కరించింది. అదే విధంగా మనం ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ చక్రవర్తి, హెల్ టాటామని చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్ పర్సన్ కేవల్ జ్యోతి చేతుల మీదుగా పలు ఉత్తమ అవార్డులు తీసుకున్నారు. ఆప్తోమెట్రిస్ట్‌గా మనం ఫౌండేషన్, క్రైస్తవ మిషనరీలు స్వచ్ఛందంగా ప్రజలక నిర్వహించిన కంటి వైద్య శిబిరాలలో సేవలందించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా వేల మందికి కంటి చూపుకు సంబంధించిన పరీక్షలు నిర్వహించిన బీరెల్లి సురేష్ సేవలను గుర్తించి నేషనల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు, ఇంటర్నేషనల్ గ్లోరీ అవార్డు, నెల్సన్ మండేలా పీస్ అవార్డులకు ఎంపిక చేశారు. ఈ అవార్డులన్నీ హైదరాబాద్‌లోని రవీంద్రభారతి, త్యాగరాయ గానసభలో జరిగిన కార్యక్రమాల్లో అవార్డులు అందుకున్నారు. గ్రామీణ ప్రాంతంలో దళిత కుటుంబంలో పుట్టి పెరిగిన సురేష్ ఆప్తోమెట్రిస్ట్ గా సేవలందిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించడంపట్ల లక్ష్మీదేవిపేట గ్రామస్తులు హర్షం వెలిబుచ్చారు.

# తూర్పు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనాలు

### కార్యకర్తలే పార్టీకి కొండంత బలం
### వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటా
### ఆత్మీయ సమ్మేళనాలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధాన్యవాదాలు
### వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 24, 25, 28వ డివిజన్ల వారిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు గందె కల్పన నవీన్, బస్వరాజు శిరీష, శ్రీమాన్, ఆకుతోట తేజస్విని, శిరీష్ వీరి అధ్యక్షతన సోమవారం రాత్రి జరిగిన చివరి ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా పోచమ్మమైదాన్ ప్రాంత పరిధిలోని రత్న హోటల్ ఎదురుగా కళాక్షేత్ర స్థలంలో బ్రహ్మాండంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎంపి పసునూరి దయాకర్, జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్సీ అరూరి రమేష్‌లను స్వాగతం పలికారు. ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ శాసన సభ్యులు నరేందర్ పోయిన సారి కంటే డబల్ మెజారిటీతో గెలవాలని మనమందరం ఆయన వెంట ఉండి గెలుపుకు కృషి చేయాలని తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతూ ఒక అభివృద్ధి పని గురించి అడిగే లోపే నరేందర్ ఆ పని పూర్తి చేసి ఒంకో పని కూడా మొదలు పెడుతాడని పని చేయడంలో ఆయన సంకల్పం గొప్పదని కొనియాడారు. శివనగర్ నుండి మొదలైన ఆయన ప్రస్థానం మీ ఆశీర్వదంతో కార్పొరేటర్ మేయర్ నుండి ప్రస్తుతం ఎమ్మెల్యే అవడం నరేందర్ వెంట ప్రజలు ఉన్నారు అనడానికి నిదర్శనమని, నరేందర్ ఎన్నో కుట్రలు చేదించి గొప్ప ఎమ్మెల్యేగా ఎదిగారని అన్నారు. ఆనాడు ఉన్న ఎమ్మెల్యే నరేందర్‌ను కార్పొరేట్‌గా ఓడించడానికి చేసిన ప్రయత్నాలు శివనగర్ ప్రజలు తిప్పికొట్టి నరేందర్ వెంట ఉండి గెలిపించుకున్నారని కృత నిశ్చయంతో కేసిఆర్ కేటిఆర్‌ను ఒప్పించి ప్రభ్వం ద్వారా ఎమ్మెల్యే మంజూరు చేసుకున్నటువంటి నిధులను తూర్పు నియోజకవర్గానికి మంజూరు చేయించుకొని నియోజకవర్గాన్ని ఓ మోడల్ సిటీగా తీర్చిదిద్దడంతో పాటు నియోజకవర్గంలో పగలు రాత్రి అనే తేడా లేకుండా అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ ప్రతి కార్యకర్త పేదవాడి గుండె చప్పుడు అయ్యాడని ఈ జన సమూహాలను చూస్తే చెప్పవచ్చని అన్నారు. ప్రతి నాయకులు, కార్యకర్తలు కేసిఆర్ నాయకత్వాన్ని బలపరిచి గులాభీ జెండా ఎగురవేసి ఎమ్మెల్యే నరేందర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... శివనగర్ నుండి మొదలైన నా ప్రస్థానం మీ అవకాశం కల్పిస్తే ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీస్సులతో రాజకీయంగా ఇంత గొప్పగా ఎదిగానని నియోజకవర్గ ప్రజలు కూడా నాయకు ఒక్కో మెట్టు ఎక్కి ఎదగానికి నా వెంట నిలబడ్డారని వారికి జీవితాంతం రుణపడి ఉంటా. అంతేకాకుండా 3800 కోట్లతో నాయకత్వాన కనీవిని ఎరుగని రీతిలో నగరాన్ని పార్టీకతీతంగా డివిజన్లో వాడవాడన సీసీ రోడ్డు మరెన్నో అభివృద్ధి పనులు చేస్తూ పేద ప్రజల కోసం పేద కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిగా అహర్నిషలు కృషి చేస్తాననని వారి అభ్యున్నతే నాకు సంతృప్తి ఇచ్చి మీ ఇంటి బిడ్డగా ఆదరిస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని 24 డివిజన్లలో అత్యంత వైభవంగా కార్యకర్తలు ముఖ్య నాయకులు అందరి సహకారంతో ఆత్మీయంగా ఈ ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేసినందుకు ఎమ్మెల్యే నరేందర్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

# మున్సిపల్ కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమీషనర్గఆ ఇటీవల బాధ్యతలు చేపట్టిన షేక్ రిజ్వాన్‌బాషాను నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి. ఈ సందర్భంగా డివిజన్లో నెలకొన్న పలు సమస్యలపై చర్చించి డివిజన్ అభివృద్ధిపై పలు విషయాలను మేయర్ గుండు సుధారాణితో కలిసి కమీషనర్ దృష్టికి తీసుకుపోయారు. ఇందుకు గాను కమీషనర్ సానుకూలంగా స్పందించి నగర అభివృద్ధికి అందరి సహకారంతో క్రమంగా పనులు పూర్తి చేసుకుందామని ఆయన తెలిపారు.

# గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

### వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర శతాబ్ధి ఉత్సవాలు నిర్వహించబోతున్న సందర్భంగా జూన్ 2వ తేది నుండి 22వ తేది వరకు జరిగే రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా జిల్లా స్థాయిలో వివిధ శాఖల ద్వారా చేపట్టనున్న కార్యక్రమాలు పక్కాగా ప్రణాళిక బద్ధంగా జరిగేందుకు గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు



సూచనలు జారి చేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య.

# మండల రైతు బంధు సమితి కో ఆర్డినేటర్‌గా మునిగాల సంపత్

### నియామక పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే అరూరి రమేష్



**ఐనవోలు ప్రభాతవార్త మే 29:**
మండల రైతు బంధు సమితి కో ఆర్డినేటర్‌గా మునిగాల సంపత్ కుమార్‌ను ఎంపిక చేస్తూ వ్వవసాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సోవారం మండల కేంద్రంలో డిసిసిభి చైర్మన్ మార్నేని రవీందర్ రావుతో కలిసి మునిగాల సంపత్ కుమార్‌కు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, సర్పంచ్ జన్ను కుమార స్వామి, సింగారపు రాజు, బైరి వెంకటయ్య, మండల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# స్థానికులే హుస్నాబాద్ అభివృద్ధికి కృషి చేస్తారు

### జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి (జె.ఎస్.ఆర్)



**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 29:**
స్థానిక నాయకత్వంతోనే హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని బిజెపి నాయకులు జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి (జె.ఎస్.ఆర్) అన్నారు.

సోమవారం బిజెపి మండల అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో మండల కార్యకర్తల సర్వసభ్య పమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం భవిష్యత్తులో కాషాయపు జెండా ఎగురుతుందని జోష్యం చెప్పారు. ప్రతి కార్యకర్త కంకణ భద్దులై ప్రజల దగ్గరికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలని దేశ పురోగతికి ప్రధాని మోడీ కృషి ఎంతో ఉందని కొనియాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను ఇబ్బందుల గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ జువ్వాడ నరసింహారావు, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, ప్రకాష్ గుండు సారయ్య, గండేపల్ల సదానందం, గోదాల సంపత్, నోముల జిక్షపలి, మహిళా మోర్చా అధ్యక్షురాలు అంబీర్ కవిత, మీసా మహేష్, తదితర కార్యకర్తలు పాల్లొన్నారు.

# జడ్పిటిసిని పరామార్శించిన ప్రజా ప్రతినిధులు

**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 29:**
జడ్పిటిసి కుటుంబాన్ని ప్రజాప్రతినిధులు పరామర్శించారు. సోమవారం రోజున ఇటీవల జడ్పిటిసి వంగ రవి మాతృమూర్తి అయినా వంగ కొమురమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ జెడ్పి చైర్యన్ సుధీర్ మృతురాలు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ రంగయ్యపల్లి సర్పంచ్ యామా రాము మాణిక్యాపూర్ సర్పంచ్ వేల్పుల రవి గాంధీనగర్ సర్పంచ్ తాళ్లపల్లి తులసమ్మ రాజయ్య తదితర ప్రతినిధులు టిఆర్ఎస్ కార్యకర్తలు పరమార్శించారు.



# ఎన్‌టిఆర్ జీవిత చరిత్ర ఆద్యంతం ఆమరణీయం

### పుస్తక సంచిక రూపాల్లో ఎన్‌టిఆర్ జీవిత చరిత్ర
### ఎన్‌టిఆర్ రాజకీయ జీవితం ఎందరికో ఆదర్శనీయం
### టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్

**వరంగల్ ప్రభాతవార్త మే 29:**
తెలుగు ప్రజల ఆరాధ్యుడు ఆద్యాంత అమరనీయుడు నందమూరి తారక రామారావు జీవిత చరిత్ర రాజకీయ రంగ ప్రవేశం ముఖ్యమైన ఘట్టాలుగా రూపొందించిన సంచికలను విడుదల చేయడం అభినందనీయం అని టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్ అన్నారు. సోమవారం నగరంలోని శివనగర్‌లో ఎన్‌టిఆర్ జీవిత చరిత్రను ముద్రించిన పుస్తక సంచికల విడుదల కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగు సినీ జగత్తులో వెండితెర వెలుగుగా విరాజిల్లిన జీవితం భావి తరాలకు అందించేలా భద్రపరిచేలా ఈ ముద్రనలు ఉపయోగ పడుతాయని అన్నారు. నందమూరి తారక రామారావు జీవిత చరిత్ర రాజకీయ చరిత్ర జీవితంలో ఎదురుకున్న కష్ట సు:ఖాలను అన్నింటినీ సమీకరించి ఒక పుస్తక రూపంలో వాటిని తెలుగుదేశం పార్టీ అభిమానులకు నాయకులకు కార్యర్తలకు నందమూరి తారక రావారావు శతజయంతి నిర్వాహణ కమిటీ భాధ్యులు టిడిపి జనార్ధన్‌కు కమిటి సభ్యులకు వరంగల్ తూర్పు నియోజకవర్గం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిరబోయిన రాజు, బజ్జూరి వీరేశం, కాంద్రాతి రాజు, సింగారపు మురళి, మహేశ్, కస్తూరి వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు మోడీ, కేసీఆర్‌కు లేదు

- యూత్ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ కట్టుబడి ఉంది
- మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
తెలంగాణ తెచ్చానని ఎన్నికల్లో ఎక్కడా కూడా మాట్లడని కేసీఆర్ అనేక అంశాలతో ప్రజలను మోసం చేస్తున్నాడని మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్‌పార్టీ తీసుకుని వస్తున్న యూత్ డిక్లరేషన్, వివిధ అంశాలపై సోమవారం విలేకరుల సమావేశాన్ని పార్టీ పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కొన్నె మహేందర్, నియోజకవర్గ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ తో కలిసి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ యూత్ డిక్లరేషన్‌ను ప్రియాంక గాంధీ ప్రకటించారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అన్ని ప్రాంతాల్లో గ్రామాల వారిగా అమలు చేయడానికి ముందుకు దూసుకపోతుందన్నారు. కేసీఆర్ తెలంగాణ తెచ్చాననే వాదనను ప్రజల్లోకి పెట్టడానికి చేసిన ప్రయత్నం తెలంగాణ తెచ్చానని ఎన్నికల్లో ఎక్కడ కూడా మాట్లాడని కేసీఆర్ అనేక అంశాలతో ప్రజలను మోసం చేస్తున్నాడన్నాడని ఆరోపించారు. మోడీ ప్రధానమంత్రి అయ్యేముందు ఇచ్చిన మేనిఫెస్టో ఏమిటీ ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమిటని, తొమ్మిదేళ్లలో జరుగుతున్నది ఏమిటీలో గమనించాలని, ఒక్క మాట నిలబెట్టుకోలేదన్నారు. తెలంగాణ వచ్చేనాటికి తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాలు 4లక్షల 91వేలు అని, ఫీల్డ్ అసిస్టెంట్స్, ఆదర్శరైతులు, అంగన్‌వాడీ ఉద్యోగులు కొన్ని వేలల్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు సుమారు లక్షా 90వేల మంది పదవీవిరమణ పొందగా ఖాళీలు ఉన్నాయనేది నగ్నసత్యం అన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో ఎన్ని ఉద్యోగాలు నింపాలని, ఉద్యోగాలు ఇచ్చారా కేవలం ప్రకటనలకే పరిమితం చేశారా అని ప్రశ్నించారు. రాజీవ్ యూత్ డిక్లరేషన్‌పైన ఉద్యోగ విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని, అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిస్థాయి అధ్యయనం ఆచరణ హామీ నెరవేర్చడమే యూత్ డిక్లరేషన్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ నాల్గవ స్థానంలో ఉందన్నారు. గుజరాత్‌లో 1.40లక్షల మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారని, మూడుసార్లు సీఎంగా పనిచేసిన మోడీ గుజరాత్‌లో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయ్యారన్నారు. చరిత్ర వాస్తవాలు తెలుసుకుని ముందుకు వెళ్లడానికి యువతకు ఈ డిక్లరేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని, చరిత్రను తెలియచేయడం కాంగ్రెస్ బాధ్యత అన్నారు. బ్రిటీష్‌కాలం నాటి పరిస్థితులు బీజేపీ ప్రభుత్వంలో చూస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు మోడీ, కేసీఆర్‌కు లేదన్నారు. అనంతరం యూత్ డిక్లరేషన్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు బడికె ఇందిర, మాజీ కౌన్సిల్ వంగాల మల్లారెడ్డి, నర్మెట మండల అధ్యక్షులు జంగిటి అంజయ్య, గురువయ్య, వెంకట్‌రెడ్డి, చిరంజీవి, సంపత్, వంగాల కళానయని, ఉడుత రవి, చింతకింది మల్లేశ్, ఎండి.మజీద్, జాఫర్ షరీఫ్, చందన రెడ్డి, కట్టకృష్ణ, రంగురవి, పిట్టల రాజేష్, సలేంద్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే

-స్టేట్‌ప్లానింగ్ బోర్డు వైస్‌చైర్మన్ వినోద్‌కుమార్



**స్టేషన్‌ఘన్‌పూర్, మే29 ప్రభాతవార్త :**
స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మండల క్లస్టర్ 2 మీదికొండ ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథులుగా స్టేట్‌ప్లానింగ్ బోర్డు వైస్‌చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్, జనగామ జిల్లా ఇన్‌చార్జి ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వ హయాంలో మీదికొండ గ్రామంలో పెద్ద ఎన్‌కౌంటర్‌జరిగి ఆత్మీయులు చనిపోయారని పేర్కొన్నారు. ఆనాడు ఎక్కడ చూసినా రక్తపాతం, పత్తి రైతుల ఆత్మహత్యలు జరిగాయని తెలిపారు. యువతకు ఉద్యోగాలు లేక నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారని అన్నారు. ఎందుకు రైతుల, యువకుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని ఆలోచించిన ప్రొ.జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్రం సాధిస్తేనే ఇవి తగ్గుతాయని ఆలోచించారని పేర్కొన్నారు. అహింస మార్గంలో పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించాలి అందుకు కేసీఆర్‌ను ఉద్యమ నాయకునిగా ఎంచుకోవడం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్దరణ చేసి రైతులకు సాగునీరు అందించడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తుంటే ప్రతిపక్షాలు నిందలు వేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులు పెడుతుంటే ఐకేపీ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు. ఏళ్ల తరబడి పరిపాలించిన కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి ఏం జరగలేదని విమర్శించారు. రైతుబంధు, రైతుబీమా ఇస్తున్నది కేసీఆర్ ప్రభుత్వమని, ప్రజలు చర్చించుకోవాలన్నారు. ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆత్మీయంగా కలుసుకోవడానికే ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జూన్ 2 నాటికి పది వసంతాలలోకి అడుగిడితున్న సందర్భంగా 21రోజుల పాటు తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను నియోజకవర్గంలో అందరం కలిసి వైభవంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి సింగపురం దయాకర్, గన్ను నర్సింహులు, గుర్రం రాజు, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడికి విరాళం అందచేత

**జనగామ, మే29 ప్రభాతవార్త :**
నర్మెట మండలంలోని ఇసుకబాయి తండాలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ గుడికి నర్మెట-తరిగొప్పుల మండలాల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ పెద్దిరాజిరెడ్డి రూ.50వేలు విరాళం అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు అనిత మంగనియా, ఎంపీటీసీ బానోత్ లలిత సోమ్లా, పీఏసీఎస్ డైరెక్టర్ బానోత్ రాములు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ధరావత్ లాలు, ఉపసర్పంచ్ హరిలాల్, వార్డుసభ్యులు లాలు, పార్టీ మండల నాయకులు గుండేటి రాజశేఖర్, గ్రామపెద్దలు బానోతు జుమ్మి, బాలు, మేగ్య, రాజు, హన్మంతు పాల్గొన్నారు.



## జనగామ వార్త

# అభివృద్ధి పనులు ఆగస్టులోగా పూర్తిచేయాలి

-మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**పాలకుర్తి, మే29 ప్రభాతవార్త :**
నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆగస్టు 25లోగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, దేవాలయాల పునరుద్దరణ, అభివృద్ధి పనులపై ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోగా పూర్తి కావాలని ఆదేశించారు. ఆగస్టు 25లోగా పూర్తి చేయాలని, పనుల నాణ్యతలో రాజీపడవద్దని సూచించారు. ఆయా పనులు పూర్తి కావడంతోపాటు వాటి ప్రారంభోత్సవాలకు కూడా ఏర్పాట్లు చేయాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్ష



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 11(ఆదివారం)నాడు జరిగే పరీక్షల నిర్వహణకోసం జిల్లాలో సుమారుగా 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 13,314మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని విద్యుత్, తాగునీరు తదితర సౌకర్యాలు ఉండేలా సరి చూసుకోవాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, డీఆర్‌డీవో పీడీ జీ.రాంరెడినడ, డీపీవో రంగాచారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎకె మన్సూరి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# నర్మెట పీహెచ్‌సీలో అభివృద్ధి పనుల ప్రారంభం

జనగామ, మే29 (ప్రభాతవార్త) :
నర్మెట మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అదనపు గది నిర్మాణానికి పెయింటింగ్, ఫ్లోరింగ్ తదితర మరమ్మతుల కొరకు రూ.24.65లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులను నర్మెట మండల ఎంపీపీ తేజావత్ గోవర్ధన్‌నాయక్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి.గౌస్, మెడికల్ ఆఫీసర్ డా.రవితేజ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో



ఖాజామొయినుద్దీన్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రామిని శివరాజు, నర్మెట 2 ఎంపీటీసీ ముక్కెర యాదమ్మ, రామస్వామి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కంతి రాజలింగం, పీఆర్ ఏఈ ప్రదీప్, నాగభూషణం, డా.కిషోర్, సూపర్ వైజర్ భాగ్య, శ్రీనివాస్, ఎల్‌టీ మల్లయ్య, స్టాఫ్‌నర్సులు సామ్రాజ్యం, శ్రీలత, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ చట్టబద్ధతపై జరిగే మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



జనగామ టౌన్, మే29 (ప్రభాతవార్త) :
జూన్ 4న ఎస్సీ రిజర్వేషన్ చట్టబద్ధత సాధనకోసం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియం ప్రాంగణంలోజరిగే ఉమ్మడి వరంగల్‌జిల్లా మహాసభలకు జనగామ జిల్లా నుంచి అధికసంఖ్యలో హాజరు కావాలని కోరుతూ దీనికి సంబంధించిన కరపత్రాలను ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జనగామ జిల్లా ఇన్‌చార్జి ఇనుముల నర్సయ్య ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ నాయకులు చెప్పాల ప్రసాద్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్, ఎంఎస్‌పీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి చాడ ఏలియా, ఎంఎస్‌పీ రఘునాథపల్లి మండల ఇన్‌చార్జి సురేందర్, వీహెచ్‌పీఎస్ లింగాలఘణపురం కన్వీనర్ గద్దం సోమరాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్లు ఇన్మల అనిల్, బొట్ల మహేష్, మండల కన్వీనర్ పాలమాకుల శ్రావణ్‌కుమార్, నాయకులు తాటికాయల హరికృష్ణ, ఐలయ్య, పాలడుగు యాదగిరి, హరీష్, చందు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## నూతన ప్రెస్‌క్లబ్ కమిటీకి సన్మానం



రఘునాథపల్లి, మే29 (ప్రభాతవార్త) :
మండల నూతన ప్రెస్‌క్లబ్ కమిటీ ఏర్పాటు అయిన సందర్భంగా సోమవారం మండలకేంద్రంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ చాగర్ల రఘుపతి, బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యుడు మారబోడు రాంబాబు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్ కలిసి నూతనంగా ఎన్నికైన రఘునాథపల్లి మండల ప్రెస్‌క్లబ్ కమిటీ అధ్యక్షుడు మేకల రవీందర్, ప్రధాన కార్యదర్శి బంద రవీందర్, కోశాధికారి సుంకరి శ్రీనివాస్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెండ్లి మల్లారెడ్డి, బాల్‌రాజు, వృద్ధి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ పార్టీ ప్రజాగర్జన బహిరంగసభను విజయవంతం చేయండి



రఘునాథపల్లి, మే29 (ప్రభాతవార్త) :
జూన్ 4వ తేదీన కొత్తగూడెంలో జరిగే సీపీఐ పార్టీ ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కావటి యాదగిరి పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలో ఆయన సీపీఐ పార్టీ మండల నాయకులతో కలిసి సీపీఐ పార్టీ ప్రజా గర్జన బహిరంగ సభ గోడపత్రికలను ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాగర్జన సభ నిర్వహిస్తున్నారని సభకు అధికసంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు తరలి విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు బాల్నె ఉదయ్, కావటి కార్తీక్, కల్వగురి నాగరాజు, వెంకన్న, కుమార్, సాయి, రమేష్, యాదగిరి, మహేష్‌బాబు పాల్గొన్నారు.

## జూన్ 8 నుండి 10 వరకు ఫిష్ ఫుడ్ ఫెస్టివల్



**జిల్లా ఫిషరీస్ అధికారి శ్రీపతి**

ములుగు, మే 29, (ప్రభాతవార్త) :
ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో జూన్ 8 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు జిల్లా ఫిషరీస్ అధికారి శ్రీపతి తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మేళాలో 10 స్టాల్స్‌ను ఏర్పాటు చేసి వివిధ రకాల చేపలు, రొయ్యల ప్రత్యేక వంటల కార్యక్రమం ఉంటుందని అన్నారు. వంటకాల్లో అనుభవం, ప్రత్యేక శిక్షణ పొందిన వారు ఈ ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొంటారని ఆయన తెలిపారు. స్టాల్స్ ఏర్పాటు కు ముందస్తుగా జిల్లా మత్స్యశాఖ కార్యాలయం ములుగులో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఎన్ఐటిహెచ్ఎం శిక్షణ పొందిన మహిళలు, మహిళా మత్స్య కారులు, మహిళా మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల వారు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు, మత్స్య సహకార కమ్యూనిటీకి చెందిన వారు, ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ప్రతి చోట విజయ డైరీ ఉత్పత్తులతో కూడిన స్టాల్‌ను ఏర్పాటు చేస్తారని, మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాని తెలిపారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**విజిలెన్స్ అధికారులు శ్రీనివాస్, గౌతం రెడ్డి**



ములుగు, మే 29, (ప్రభాతవార్త) :
నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారులు శ్రీనివాస్, గౌతం రెడ్డిలు అన్నారు. ములుగు మండలంలో మండల వ్యవసాయాధికారి ఎంతోష్ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ యూనిట్‌కు చెందిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం విత్తన విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులతో పాటు ఏఓ సతోష్, ఏఈఓ రవి కుమార్‌లు పాల్గొన్నారు.

## శివశంకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



గోవిందరావుపేట (ప్రభాతవార్త):
గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలో ఇటీవల ప్రమాదానికి గురై మృతి చెందిన వైద్య శాఖ సిబ్బంది శివశంకర్ కుటుంబానికి రూ.లక్ష16వేల ఆర్థిక సహాయాన్ని ఆ శాఖ ఉద్యోగులు సోమవారం అందించారు. చల్వాయి గ్రామానికి చెందిన శివశంకర్ సుదీర్ఘకాలంగా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేయుచున్నారు. ఇటీవల జరిగిన ఒక ప్రమాదంలో గాయపడి మృతి చెందారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్, వైద్యాధికారి డాక్టర్ సుకుమార్, జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ తిరుపతయ్య, వైద్య సిబ్బంది సోమవారం శివశంకర్ కర్మ సందర్భంగా వారి కుటుంబాన్ని కలిసి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నుండి సేకరించిన విరాళాలు రూ.1,00,016 మృతుడు శివశంకర్ సతీమణి పద్మ, వారి కుమారులకు అందజేయడం జరిగిందని డాక్టర్ సుకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో పైడాకుల అశోక్ పర్యటన

గోవిందరావుపేట (ప్రభాతవార్త):
ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కుమార్ మంగళవారం మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం నాయక్ పాత్రికేయులకు సోమవారం వెలువరించారు. మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన వాస్తవ్యుడైన పైడాకుల అశోక్ కుమార్ తొలిసారిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హోదాలో మండల కాంగ్రెస్ సమావేశంలో పాల్గొనబోతున్నారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామ కమిటీల అధ్యక్షులు గోవిందరావుపేట మండల అనుబంధ సంఘ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్యనాయకులు, గ్రామ అధ్యక్షులు, యూత్ నాయకులు, మహిళా



నాయకురాళ్లు అందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాగా అశోక్ పర్యటన ఎంతో ప్రాధాన్యతను సంత రించుకోనుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అశోక్‌ను అపూర్వ స్వాగతంతో ఆహ్వాని ంచనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుపుతున్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

### ప్రజావాణిలో వినతులు స్వీకరణ

భూపాలపల్లి, మే29, ప్రభాతవార్త



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 36 ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుటకు చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులను ఆదేశించారు. అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ పాల్గొన్నారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

భూపాలపల్లిరూరల్, మే29, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు ఇంటిని ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటారో తమ నివసించే పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 14వ వార్డులో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం ఉదయం వార్డులో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్, వైస్ చైర్మన్ కొత్తహరిబాబు, కమీషనర్ అనిల్‌కుమార్, కౌన్సిలర్ దార పూలమ్మపోచయ్య, కో ఆప్షన్ మెంబర్ దొంగల అయిలయ్యయాదవ్ పాల్గొన్నారు.

### విద్యుత్ తీగలు తగిలి ఎద్దు మృతి

భూపాలపల్లిరూరల్, మే29, ప్రభాతవార్త

భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో విద్యుత్ తీగలు తగిలిన సంఘటనలో రామినేని సుధాకర్ అనే రైతు ఎద్దు సోమవారం మృతి చెందింది. పంటపోలాల వద్ద గాలి దుమారంకు విద్యుత్ వైర్లు తగిలి ఎద్దు మృతి చెందగా రూ. 50 వేల నష్టం కలిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.



# హెల్త్ హబ్‌గా భూపాలపల్లి

**ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలి**

**రూ.1.25 కోట్లతో డయాగ్నస్టిక్ సెంటర్ ఏర్పాటు**

**భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి**

భూపాలపల్లి, మ029, ప్రభాతవార్త





తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మెరుగైన వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 100 పడకల ఆసుపత్రిలో రూ. 54 లక్షలతో నవజాత శిశువుల సెంటర్, రూ.1.25 కోట్లతో తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం దవాఖానలోని వార్డులను పరిశీలించి, గర్భిణీలతో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. దవాఖానకు డెలివరి కోసం వచ్చిన వారికి వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, రోగులకు మెరుగైన ఆహార పదార్థాలను అందజేయాలని సూచించారు. అనంతరం డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీరాంతో పాటు ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. 100 పడకల ఆసుపత్రికి పూర్తి స్థాయిలో వైద్యులు రావటం జరిగిందని, పూర్తి స్థాయిలో సేవలు అందించుటకు సిద్దంగా ఉన్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసుపత్రికి అవసరం అయిన వైద్య పరికరాలను సైతం త్వరలో అందజేయటం జరుగుతుందని, సీఎం కేసిఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు తీసకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 100 పడకల ఆసుపత్రి సూపరెండెంట్ జీడి తిరుపతి, చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు, పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



### మాజీ ఎంపిటీసీ ప్రమీలను పరామర్శించిన ఎమ్మెల్యే

చిట్యాల, మే 29, ప్రభాతవార్త

ఒడితల మాజీ ఎంపిటీసీ రాసూరి ప్రమీల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చారు. ఈమేరకు సోమవారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ప్రమీలను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం మెరుగుపడే వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ గొర్రె సాగర్, ప్రమీల భర్త మొగిలి ఉన్నారు.



### ప్రయివేట్ డాక్టర్స్ అసోసియేష్ జిల్లా ఉపాధ్యక్షునిగా కిషన్ రావు

చిట్యాల, మే 29, ప్రభాతవార్త



ఆర్ఎంపి, పిఎంపి ప్రయివేటు డాక్టర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్య క్షుడిగా తిరుమలాపురం గ్రామానికి చెందిన బొంపల్లి కిషన్ రావును నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ తెలిపారు. అలాగే జిల్లా సంయుక్త కార్యదర్శిగా కాసర్ల దేవేందర్, కార్యవర్గ సభ్యుడిగా కోడూరి సుధాకర్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు తెలిపారు. తమ నియామకానికి కృషి చేసిన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు, కార్యవర్గ సభ్యులకు కిషన్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి గడప గడపకు ప్రభుత్వ ప్రగతి

**-బిజేపి జిల్లా అధ్యక్షుడు కన్నం యుగధీశ్వర్**

మొగుళ్లపల్లి, మే 29, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వాటి తాలుకు ప్రగతీని ప్రతి గడపకు తీసుకు వెళ్లాలని బిజేపి జిల్లా అధ్యక్షుడు కన్నం యుగధీశ్వర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు చేవ్వ శేషగిరి యాదవ్ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఈనె నేటి నుండి జూన్ 30వరకు గడపగడపకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకు వెళ్లాలని కార్యకర్తలు ఆరు నెలలు ఒక ఉద్యమంలో సైనికుల్ల పని చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చి ధనార్జన ధ్యేయంగా పని చేస్తున్నారని కుటుంబ పాలనతో తెలంగాణ ప్రజలు విసిగి వేజారి పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో బిజేపి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చదవుఉ రాంచందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అన్నం శ్రీనివాస్, పర్లపల్లి ఎంపిటీసీ దొంగల రాజయ్య, జిల్లా కార్యాలయ కార్యదర్శి ఉనుకొండ రామకృష్ణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బటుటన రవి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బండారి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శులు మోరే వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్, జిల్లా, మండల నాయకులు, యువ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

మరిపెడ, మే29, ప్రభాతవార్త

వేసవికాలంలో ఎండలు విపరీతంగా కొడుతున్నందున గ్రామాలలో నీటిఎద్దడి నివారణకు ఆయా గ్రామాల కార్యదర్శులు నివారణ చర్యలు చేపట్టాలని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో జెడ్పిటిసి తేజావత్ శారదరవీందర్‌తో కలిసి వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెలలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటన ఉన్నందున అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల నుండి



ఎలాంటి పిర్యాదులు లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామాలలో నీటి ఎద్దడి సమస్య లేకుండా చూసుకునే బాధ్యత కార్యదర్శులపై ఉందన్నారు. వేసవిలో విద్యుత్‌కోరత లేకుండా చూడాలన్నారు. చిన్నచిన్న సమస్యలుంటే తక్షణమే యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలన్నారు. లేనిచో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఆయా గ్రామల సర్పంచ్‌లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో దన్‌సింగ్, ఎంపివో పూర్ణచందర్‌రెడ్డి, ఎపివో మంగమ్మ, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

------



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ప్రభుత్వ విద్యాసంస్థలతోనే ప్రజా విద్య



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే29, ప్రభాతవార్త

ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే ప్రజా విద్య అందుతుందని టిపిటిఎఫ్ టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం అన్నారు. సోమవారం టిపిటిఎఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, బాలాష్టి రమేష్‌లు సంయుక్తంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చుంచు శ్రీశైలం మాట్లాడుతూ.. టిపిటిఎఫ్ ఉపాధ్యాయుల సమస్యల పట్ల, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ పట్ల అలుపెరుగని పోరాటం చేస్తూ ప్రజల పక్షాన నిలబడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను, విద్యను అభ్యసించే విద్యార్థులను కాపాడుకుంటూ వస్తున్న ఏకైక సంస్థ టిపిటిఎఫ్ అన్నారు. గత 12సంవత్సరాల నుండి ఉపాధ్యాయ లోకానికి బదిలీలు లేవని వీటి విషయంలో కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపి ఖాళీలను భర్తీచేయడం ద్వారా విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ప్రమోషన్‌ల ప్రక్రియ కూడా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చీకటి ఉపేందర్, సీనియర్ నాయకులు బి.రాజు, అంజయ్య, బిక్షపతి, మండల అధ్యక్ష, కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, సజ్జనం, విద్యాసాగర్, నాయకులు యాకయ్య, గోవర్ధన్, మనోహర్, రమేష్, వెంకటేశ్వర్లు, బిక్షపతి, శ్రీనివాస్, రఫిక్, బాబురావు, ప్రకాష్, బాలచందర్, కార్తిక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్షుద్రపూజల కలకలం



డోర్నకల్, మే29, ప్రభాతవార్త

మండలంలోని పెరుమాండ్ల సంకీస గ్రామంలో సోమవారం క్షుద్రపూజల ఆనవాళ్ల కలకలంరేపాయి. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కిన్నెర మధు ఇంటి ఎదుట అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేశారన్నారు. పసుపుబియ్యం, బొమ్మ, ఎంట్రికలు, సూదులతో క్షుద్రపూజల ఆనవాళ్ల ఉండడంతో ఒక్కసారిగా గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. గతంలో కూడా క్షుద్రపూజలతో తమ పెంపుడు కుక్క చనిపోయిందని కిన్నెర మధు, కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న వారిపై దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని నిరసన



కురవి(సీరోలు), మే29, ప్రభాతవార్త

ఆరుగాలం కష్టించి పండించిన పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని కాంపల్లి రైతులు కోరుతున్నారు. సోమవారం మండలంలోని కాంపెల్లి గ్రామంలో మహబూబాబాద్-ఖమ్మం ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున వడ్లను తగులపెట్టి నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. రుతుపవనాలు సమీపిస్తున్నా నేటి వరకు ధాన్యం కొనుగోలు చేయకపోవడం ఎంతని రైతులు ప్రశ్నిస్తున్నారు. అప్పులు తెచ్చి పంటలు పండిస్తే ఇప్పుడు తేమశాతం పేరుతో పంటను కొనుగోలు చేయట్లేదని ఆరోపించారు. వెంటనే అధికారులు స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

## హమాలీలకు సంక్షేమబోర్డ్ ఏర్పాటుచేయాలి

మధిరటౌన్,మే29,ప్రభాతవార్త

రాష్ట్రంలోని హమాలీల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణమే సంక్షేమబోర్డ్‌ను ఏర్పాటుచేయాలని సిఐటియు రాష్ట్రకార్యదర్శి(హమాలీల) పాలడుగుసుధాకర్ డిమాండ్‌చేసారు. సోమవారం మధిరలో హమాలీకార్మికులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 5లక్షలకు పైగా హమాలీలు వివిధ రంగాల్లో పనిచేస్తున్నాయని అన్నారు. 50ఏళ్ళకు పైబడిన కార్మికులను పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని, గుర్తింపుకార్డులను అందచేయాలన్నారు.

## సివిల్స్ విజేతకు అభినందనలు



ఎడ్యుకేషన్ కేయూ, మే29 ప్రభాతవార్త :

2022సివిల్స్‌లో జాతీయస్థాయిలో 40వ ర్యాంకు సాధించిన శాకమూరి శ్రీసాయి అర్పిత్ ని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు అభినందించారు. ఈసందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ గతంలో పోలిస్తే ఇప్పుడు తెలుగు రాష్ట్రాల నుంచి సివిల్స్‌కి ఎంపికవుతున్న వారి సంఖ్యపెద్దఎత్తున పెరుగుతుందని, ఈ ఒక్క సంవత్సరంలోనే తెలుగు రాష్ట్రాల నుంచి 46మంది సివిల్స్‌లో విజేతలుగా నిలిచారని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం కూడా సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని, ప్రభుత్వమే అత్యుత్తమైనటువంటి ఫ్యాకల్టీతో సివిల్స్ కోచింగ్‌సెంటర్స్‌ను వివిధ నగరాలలో ఏర్పాటు చేయాలని సూచించారు. మొదటి ప్రయత్నంలోనే సివిల్స్‌లో అత్యుత్తమైనటువంటి ర్యాంకు సాధించిన అర్పిత్ భవిష్యత్‌లో సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్నటువంటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉంటాడని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శివ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సదస్సుకు పింగిళి కళాశాల అధ్యాపకుడు ప్రొ.చంద్రమౌళి

ఎడ్యుకేషన్ కేయూ, మే29 ప్రభాతవార్త :

యూరప్‌లోని "బల్గేరి అకాడమీ ఆఫ్ సైన్స్" సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 29నుంచి జూన్ 2వ తేదీవరకు నిర్వహించే అంతర్జాతీయ సదస్సుకు హన్మకొండ పింగిళి కళాశాలలో రసాయనశాస్త్ర విభాగంలో సహాయ ఆచార్యునిగా పనిచేస్తున్న డాక్టర్ శ్రీనివాస్‌కు సంస్థ నుంచి ఆహ్వానం అందిందని పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బత్తిని చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో "నబెల్ సోడాఫీల్ టాక్స్ ఇన్ అనలాగ్గా శక్తివంతమైన యాంటి క్యాన్సర్ ఏజెంట్లు" అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. డాక్టర్ శ్రీనివాస్ అంతర్జాతీయ సదస్సులో పాల్గొనడానికి రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ అనుమతి మంజూరు చేసినట్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరిశోధనలను పెంచే విధంగా కమిషనర్ సహాయపడు తున్నట్లు ప్రిన్సిపల్ ఆచార్య చంద్రమౌళి తెలిపారు. డాక్టర్ శ్రీనివాసును కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుభాషిని, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ పార్వతి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పార్వతి, కెమిస్ట్రీ అధ్యాపకులు, రాజేశ్వరి, పల్లవి, జగదీష్, బోధన్ ఇతర సిబ్బంది అభినందించారని పేర్కొన్నారు.



## జీవవైవిధ్య కమిటీ సమావేశం



మహబూబాబాద్, మే29, ప్రభాతవార్త

మున్సిపాలిటి ఆధ్వర్యంలో సోమవారం జీవవైవిధ్య కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం పిబిఆర్, ప్లకార్డులతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటి పరిధిలోని వివిధ రకాల జీవజంతువులు, పక్షులు, మొక్కలు, ఆయుర్వేద మొక్కలు, పంటలు, కుంటలు, బావులు, చెరువులు, చేపలు నాటువైద్యాల వివరాలను పిబిఆర్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రజీవవైవిధ్య మండలి సహకారంతో పిబిఆర్‌ను పూర్తి చేయడం జరిగిందన్నారు. పిబిఆర్ తరుపున కమిటీ సభ్యుడు, హరితమిత్ర అవార్డు గ్రహీత ధైద వెంకన్నకు హైద్రాబాద్‌లో రెండురోజులపాటు ట్రైనింగ్ ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రసన్నరాణి, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, మార్నేని రఘు, కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యంకోసం నిరుపేదకు ఆర్థిక సహాయం



బయ్యారం మే 29 ప్రభాతవార్త:

మండలంలోని ఇర్సులాపురం బాల్యమిత్రుల పౌండేషన్ ఆధ్వర్యంలో బయ్యారంగ్రామానికి చెందిన తుపాకుల బిక్షం అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుతో వైద్యం చేయించుకోలేక దాతల కోసం ఎదురుచూస్తున్న బిక్షంకు బాల్యమిత్రుల పౌండేసన్ ముందుకు వచ్చి సోమవారం 8,500( ఎనిమిదివేల ఐదువందలం రూపాయలు) ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కత్తి కిషోర్, చెన్నూరి నర్సింహరావు, మటన్‌పాష, దేవేందర్, టీచర్‌పాష, సిలివేరుసత్యనారాయణ, ఎల్‌పిసి పాషలు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో రాణించాలి : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు, మే 29, ప్రభాతవార్త



యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాలవైపు మాత్రమే చూడకుండా, అన్ని రంగాలు క్రీడా, వ్యాపార,వాణిజ్య అన్ని రంగాల్లో రాణించాలని, ఈ పోటీ ప్రపంచంలో ఉద్యోగాలతో పాటు స్వశక్తితో తాను అనుకున్న రంగంలో రాణించి,భవిష్యత్‌ను చక్కగా తీర్చిదిద్దు కోవాలని స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ యువతకు పిలుపునిచ్చారు.అంతకు ముందు మండల కేంద్రంలో యాదవులు నిర్వహిం చుకుంటున్న గంగమ్మ పండుగను పురస్కరించుకుని గంగమ్మగుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో సోమవారం కేసముద్రం మండలానికి చెందిన యువత నెల్లికుదురు మండల కేంద్రంలో ఏర్పాటు చేసుకున్న 'మహదేవ్ డి మార్టు'ను ఎమ్మెల్యే శంకర్‌నాయక్,డాక్టర్ సీతామహాలక్ష్మి దంపతుల చేతుల మీదుగా స్థానిక జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి,ఎంపిపి ఎర్రబెల్లి మాధవినవీన్‌రావు,తోపాటు పలువురితో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డి మార్టు నిర్వాహకులు వెలిశాల నవీన్,తాళ్ళపెల్లి రాజు,బచ్చు లక్ష్మీనారాయణ,వెలిశాల సాయిరాం,శ్రీకాంత్,నగేష్‌తోపాటు స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి,నాయకులు భూక్య బాలాజీనాయక్,వరుపాటి వెంకటిరెడ్డి, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,వెన్నాకుల శ్రీనివాస్,రహిమాన్,క్రాంతి,రామచంద్రు,సుధాకర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

కేసముద్రం, మే 29, ప్రభాతవార్త



కేసముద్రం మండలంలో పలు అభివృద్ధి పనులకు గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావులతో కలిసి సోమవారం శంకుస్థాపన చేసారు. కేసముద్రంలోని గిరిజన సంక్షేమశాఖ బాలికల రెసిడెన్షియల్ కళాశాలకు రూ.5కోట్లతో మంజూరైన తరగతి గదుల భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి రూ.4.20 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన వసతి భవన సముదాయాన్ని ప్రారంభించారు. అనంతరం ఉప్పరపల్లి గ్రామంలో రూ.2,90 కోట్లతో ఆర్‌అండ్‌బి రోడ్డు నుండి చెరువుముందుతండా ద్వారా మత్రితండా, గోవ్యతండాల మీదుగా ఉప్పరపల్లి వరకు మంజూరైన బిటిరోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి ఓలం చంద్రమోహన్, మున్సిపల్ చైర్మన్ రాంమోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సత్యనారాయణరావు, నజీరహ్మద్, సారయ్య, శశికళ, నీలం దుర్గేష్, కమటం శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

నెల్లికుదురు, మే 29, ప్రభాతవార్త

టిపిటిఎఫ్ 10వ ఆవిర్భావ దినోత్సవంను మండలశాఖ ఆధ్వర్యంలో మండల విద్యావనరుల కేంద్రంలో జి బాలు అధ్యక్షతన పతాకావిష్కరణ



కార్యక్రమంను నిర్వహించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సైదులు పాష, ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్ మాట్లాడుతూ...విద్యారంగంలో పేరుకపోయిన సమస్యలను,ఉపాధ్యాయుల బదిలీలను,పదోన్నతులు నిర్వహించుటకు హైకోర్టులో ఉన్న స్టేను ఎత్తివేసేలా ప్రభుత్వం కృషిచేసి,బదిలీలను పాఠశాలల పున: ప్రారంభంలోగా పూర్తి చేయాలని,నెలల తరబడి ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల మెడికల్,డిఏ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. పాతపెన్షన్ విధానంను పునరుద్ధరించాలని, పాఠశాలలు ప్రారంభంలోగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్‌కమిటీ సభ్యులు రవి, రాజు,నవీన్,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

### నర్సింహులపేటలో.....

నర్సింహులపేట ః ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే టిపిటిఎఫ్ లక్ష్యమని అసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో టిపిటిఎఫ్ 10వ ఆవిర్భావ దినోత్సవ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, జిల్లా నాయకులు వెంకట్రావు,నర్సయ్య, మోహన్,నరసింహారావు,బాలాజీ,బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## కాలిపోయిన ఇంటిని హ్యూమన్‌రైట్స్ సందర్శన

దంతాలపల్లి, మే29, ప్రభాతవార్త

మండలకేంద్రంలో ప్రమాదవశాత్తు కాలిపోయిన ఇంటిని సోమవారం నేషనల్ హ్యూమన్‌రైట్స్ సోషల్ జస్టిస్, సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఇండియా అధ్యక్షుడు మంగళపల్లి హుస్సెన్ సభ్యులతో కలిసి సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్మిటి ఉపాసమ్మ, భర్త పెద్ద వెంకటస్వామి, కుమారుడు భాస్కర్‌లు ఇంట్లో లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తమ ఇంటికి నిప్పు అంటించారని వారు ఆరోపిస్తున్నట్లు తెలిపారు. ఇంటితోపాటు మొత్తం సామాను కాలి బూడిదైందని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు స్పందించి వారి కుటుంబాన్ని ఆదుకొని వారికి భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షుడు చార్ల లక్ష్మణ్, తూర్పాటి వేణు, బోడ మూర్తి ఆశీర్వాదం, గోపాలు, సాయి, భూతం సాయి, ఉషాను, ప్రసాద్, గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనేతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దు

కొత్తగూడ, మే 29, ప్రభాతవార్త

గిరిజనేతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా ప్రభుత్వాలు చేసే తీర్మానాలపై ఆదివాసులు అందరూ పోరాడాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షుడు దాట్ల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు.జూన్ 11న ఆంధ్ర తెలంగాణ ఆదివాసుల జై ఆదివాసీ భారీ బహిరంగ సభ భద్రాచలంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వరరావు పాకాల కొత్తగూడలో మండలంలోని విస్తృతంగా పర్యటనలో స్థానికులతో సభ పెట్టేందుకు గల ఉద్దేశాలు వివరిస్తూ ఆంధ్ర తెలంగాణ ప్రభుత్వాలు ఆదివాసీలను పూర్తిగా అంతమొందించే దిశగా గిరిజనేతరుల కులాలను ఎస్టీ జాబితాలో చేర్చే తీర్మానాలు ప్రభుత్వాలు చేశాయి.వాటిని మనం అడ్డుకోకపోతే మన మనుగడే ఈ భూమ్మీద ఉండదు అని అన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి -మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు రూరల్, మే 29, ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని చీకటాయపాలెం, చెర్లపాలెం, గోపాలగిరి గ్రామాలల్లో తలపెట్టిన బిఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొని నాయకులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం చీకటాయపాలెం గ్రామానికి చెందిన వెల్పుకొండ వెంకటమ్మ-వెంకటయ్యల ప్రథమ పుత్రుడు తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్పుకొండ వెంకటేష్ కష్టపడి చదివి ఉస్మానియా యూనివర్శిటీలో పిహెచ్‌డి డాక్టరేట్ పట్టా పొందడం సంతోషంగా ఉందని, అతని తల్లిదండ్రులతో మంచి కొడుకును కన్నారని ప్రశంసించి మంత్రి మెచ్చుకున్నారు. ఉన్నత చదువులు చదివే వారికి ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, విద్యార్థివిభాగం నాయకులు, గ్రామపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలి : ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట, మే 29, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో మహానుభావుడు పేదల పెన్నిధి,ముఖ్యమంత్రి కేసిఆర్ అములు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కార్యకర్తలకు సూచించారు. సోమవారం మండలంలోని పడమటిగూడెం,చారీ తండ,వస్రాం తండ,గ్యామ తండ,కొమ్ములవంచ, దుబ్బతండ,రూపుల తండాల్లోని పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ.....తెలంగాణలో సిఎం కేసిఆర్ ప్రవేశపెడ్తున్న సంక్షేమపథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రజలకు కేసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్,పంటలకు పెట్టుబడి ఎకరాకి రూ.10వేలు ఇవ్వడం,కాళేశ్వరం జలాలతో పాడిపంటలను సశ్యశ్యామలం చేస్తున్న ఘనత కేసిఆర్‌దే అన్నారు. పేదలకు డబుల్‌బెడ్ రూంలు ఇండ్లు, వృద్ధ,వితంతు,వికలాంగులకు పెన్షన్లు,కళ్యాణలక్ష్మి,షాదీముబారక్‌లతో ప్రజల ఆదరణను పొందాడన్నారు.ఇన్ని సంక్షేమాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రికి రాబోవు రోజుల్లో వెన్నుదన్నులా ప్రతి ఒక్కరు నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడ్డి, సర్పంచ్‌లు జోన్నగడ్డ యాదలక్ష్మి,దాసరోజు వెంకటేశ్వర్లు, లక్ష్మి భారాస మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్, వైస్ ఎంపిపి దేవేందర్, సర్పంచ్,ఎంపిటీసిల సంఘం అధ్యక్షులు మేర్గు శంకర్, రవిలు నాయకులు తోట సురేష్, శ్రీశైలం,రమేష్ రెడ్డి, రామన్న, వంశీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు

### -మాజీ టిపిసిసి సభ్యుడు సోమేశ్వర్‌రావు

తొర్రూరు రూరల్, మే29, ప్రభాతవార్త



కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్‌మిల్లర్లు కుమ్మక్కై తరుగు పేరిట రైతుల శ్రమను దోచుకుంటున్నారని, ఈ వ్యవహారంలో రాష్ట్ర మంత్రి, పిఎసిఎస్ చైర్మన్ హస్తం ఉందనే అనుమానం ప్రజల్లో ఉందని మాజీ టిపిసిసి సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్‌రావు ఆరోపించారు. సోమవారం డివిజన్‌కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతులు తెచ్చిన ధాన్యాన్ని గోనెసంచి బరువు 600గ్రాములతో కలిపి బస్తాకు 40.600కిలోల తూకం వేయాల్సి ఉండగా నిర్వాహకులు మాత్రం నాణ్యత లేదనే సాకుతో అదనంగా బస్తాకు 2నుండి 3కిలోల వరకు తూకం వేస్తున్నారని, ఎటా రైతులు దోపిడికి గురవుతున్నా పట్టించుకునే నాదుడే కరువయ్యాడన్నారు. తరుగు పేరుతో మిల్లర్లు రూ.10వేల మేర వసూలు చేస్తున్నారని, మిల్లర్ల వసూళ్ల పర్వం మంత్రికి, పిఎసిఎస్ చైర్మన్‌కు తెలిసినప్పటికీ నిమ్మకునిరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మంత్రి రాజకీయాలతోనే పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థిని నిర్ణయించినప్పుడే నమ్మాలని అప్పటివరకు అభూత కల్పనలను, అసత్యప్రచారాలను నమ్మి మోసపోవద్దన్నారు. ఝాన్సీ రెడ్డి పోటీచేస్తుందని అధికారికంగా ఎక్కడా పోటీచేయలేదని కాంగ్రెస్ అధిష్టానం సైతం పాలకుర్తిలో అభ్యర్థిని ఇంకా నిర్ణయించలేదన్నారు. కాంగ్రెస్ శ్రేణులను, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలను అయోమయం చేసేందుకే మంత్రి ఆడుతున్న నాటకం ఇది అన్నారు. క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తలు అవాస్తవాలను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కందాడి అచ్చిరెడ్డి, నలమాస సమ్మయ్య, తాళ్లపల్లి బిక్షంగౌడ్, దీకొండ శ్రీనివాస్, బచ్చలి లక్ష్మణ్, నాయకులు రాయిపెల్లి రాజు, రాంపల్లి రవి, అశోక్‌యాదవ్, నర్సయ్యగౌడ్ పాల్గొన్నారు.

# మృత వీరుల ఆశయాలు సాధిస్తాం



**గంగారం, మే 29, ప్రభాతవార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాచినపల్లి అడవుల్లో మూడు దశాబ్దాల క్రితం మృతి చెందిన అమరుల ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా గంగారం, కొత్తగూడ మండలాల కార్యదర్శి పూనెం ప్రభాకర్ అన్నారు. మండలంలోని కొడిశెలమిట్ట గ్రామంలో సోమవారం నిర్వహించిన కాచినపల్లి అమరవీరుల సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిరాదరణకు గురువుతున్న ఆదివాసీలు, దళితులు, బడుగు బలహ్రీన వర్గాలకు అండగా నిలబడిన ప్రజాపంథాను నిర్మూలించే లక్ష్యంతో కాచినపల్లి భూటకపు ఎన్‌కౌంటర్ జరిగిందన్నారు. ఇందులో పలువురిని అన్యాయంగా హతమార్చారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న అటవీ సంపదను దోచుకోవడానికి కు ట్ర చేస్తున్నదన్నారు. ఖనిజ సంపదను బహుళజాతి కంపెనీలకు దోచిపెట్టే కుట్రలో భాగంగా కొనసాగుతున్న తంతును వ్యతిరేకిస్తూ పోరాడుతున్న వారిని ప్రభుత్వం మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నదన్నారు. పెరుగుతున్న ధరలు సామాన్య, మధ్యతరగతి వర్గాలకు భారంగా పరిణమించాయన్నారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులైన వారందరికీ హక్కుపత్రాలివ్వాలని డిమాండ్ చేసారు. అటవీ ఉత్పత్తులపై ఆదివాసీలకు హక్కు లేకుండా చేస్తూ వారిని నిర్వాసితులుగా మాచ్చే ప్రయత్నాన్ని తిప్పికొట్టాలన్నారు. ఈ సంస మ్రణ సభలో నాయకులు ఈక భిక్షం, కురుసం రంగయ్య, నాగేశ్వరరావు, బుచ్చిరాముడు, వెంకన్న పాల్గొన్నారు.

## నిబంధనలకు లోబడి మద్యం విక్రయాలు జరపాలి



**గూడూరు, మే 29, ప్రభాతవార్త**

మద్యం వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి మద్యం అమ్మకాలు జరపాలని, వినియోగదారులకు అవసరమైన అన్ని రకాల మద్యం బ్రాండులను అందుబాటులో ఉంచాలని వరంగల్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ ఆర్ నాగేశ్వర్‌రావు ఆదేశించారు. గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గూడూరు, కేసముద్రం, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన మద్యం దుకాణాల వ్యాపారులతో గూడూరు ఎక్సైజ్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేసారు. మద్యం విక్రయాలకు సంబంధించి వినియోగదారుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. అంతకుముందు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న క్రైమ్ వర్క్‌పై సమీక్షించారు. గుడుంబా, బెల్లం వ్యాపారులపై పిడి యాక్టు అమలు చేయడం, నేరస్తుల బైండోవర్స్, వాహనాల సీజ్ విశయంలో రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసారు. ఇంకా కష్టపడి గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌ను క్రైం ఫ్రీ స్టేషన్‌గా మార్చాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో వరంగల్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎఇఎస్ శ్రీనివాసరెడ్డి, సిఐ తాళ్లపల్లి శ్రీనివాస్, గూడూరు సిఐ ఎన్.భిక్షపతి పాల్గొన్నారు.


## భూములను కాపాడాలంటూ తహసీల్దార్‌కు వినతి



**చెన్నారావుపేట, మే 29, ప్రభాతవార్త**

అన్యాక్రాంతమైన భూములను కాపాడాలని బాదితులు సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ మేరకు మండలంలో పుల్లయ్యబోడు గ్రామ పంచాయతీ పరిధిలో అజ్మీరతండాలో బానోతు బోజ్య, చిన్నలచ్చు, రాము, జాటోతు వాల్య, కిషన్‌లు సమీపంలోని దేవ్‌సింగ్ బాలాజీ స్వామి, రాజు, రెడ్యాల నుండి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అట్టి భూమి తమ పేరుమీద రిజిస్ట్రేషన్ కావడం లేదని వారు పేర్కొన్నారు. ఈ మేరకు న్యాయం చేయాలని బాదితులు ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించి అనంతరం తహసీల్దార్ బన్సీలాల్‌కు బాదితులు వినతిపత్రం అందించారు. ఇట్టి భూమికి రైతుబందు, పంట నష్టం అందడం లేదన్నారు. విచారణ చేపట్టి న్యాయం చేయాలని వారు పేర్కొన్నారు.

# రోడ్డు వెడల్పుతో ఉపాధికోల్పోయిన నాయిబ్రాహ్మణులు



**చెన్నారావుపేట, మే 29, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో నాయిబ్రాహ్మణులు ఉపాధిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవలే మండల కేంద్రంలో ప్రధాన రహదారి అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా రోడ్డు చెంతనే ఉన్నటువంటి నాబ్రాహ్మణులు కిరాషం షాపులను తొలగించారు. దీంతో పక్షం రోజుల నుండి నాయిబ్రాహ్మణులంతా సరైన అడ్డాలు లేక బిక్కు బిక్కుమంటు వీదిన పడ్డారు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో నాయిబ్రాహ్మణులు జీవనం గడుపుతున్నారు. అలాంటి వారి షాపులు నేలకూలడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా పోయాయి. దీంతో వారి కుటుంబ పోషణ భారంగా మారింది. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ, సంబంధిత అధికారులు కానీ ఉపాధిమార్గంలో భాగంగా ప్రత్యేక స్థలాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు వేడుకుంటున్నారు.

## 'తూతకొమ్ము' పుస్తకాన్ని ఆవిష్కరించిన టిడబ్ల్యు కమీషనర్



**గూడూరు, మే 29, ప్రభాతవార్త**

గూడూరు మండలానికి చెందిన గిరిజనసంక్షేమశాఖ ఉపాధ్యాయుడు, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెనుక ప్రభాకర్ ఆదివాసీ గిరిజన సాం ప్రదాయ నేపథ్యంతో రచించిన తూతకొమ్ము గిరిజన కవిత్వ పుస్తకాన్ని గిరిజన సంక్షేమశాఖ కమీషనర్ క్రిస్టియాన జెడ్ చోంక్తు ఆవిష్కరించారు. ఈమేరకు హైదరాబాద్‌లోని కమీషనర్ కార్యాలయంలో సోమవారం రచయిత ప్రభాకర్ కమీషనర్‌ను కలిసారు. ఈ సందర్భంగా ఆయన రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించి అభినందించారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను సాహిత్య రూపంలో అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మంకిడి బుచ్చయ్య, అయిలబోయిన వీరయ్య, ముయ్యబోయిన వెంకన్న, బత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాల తయారీపై సమావేశం

**గూడూరు, మే 29, ప్రభాతవార్త**

గూడూరులోని తహసిల్ కార్యాలయంలో సోమవారం మండలంలోని బిఎల్ఓలతో తహసిల్దార్ అశోక్‌కుమార్ సమావేశం నిర్వహించారు. నూతన ఓటర్ల జాబితాల తయారీ గురించి బిఎల్ఓలకు సూచించి తగు ఆదేశాలు జారీ చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. అదే విధంగా మండలంలోని రాజనపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా సందర్శించి రికార్డులు పరిశీలించినట్లు ఆయన తెలిపారు.

## టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

**గూడూరు, మే 29, ప్రభాతవార్త**

టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక ఎమ్మార్సీ కార్యాలయ ప్రాంగణంలో ఆ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మహబూబ్‌అలీ టిపిటిఎఫ్ జెండాను ఎగురవేసారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు, అసమానతల నిర్మూలనకు టిపిటిఎఫ్ పోరాటాలు చేస్తుందన్నారు. పదోన్నతులు, బదిలీలు లేక ఎనిమిదేళ్లుగా ఉపాధ్యాయులు నష్టపోతున్నారన్నారు. ఖాళీలను భర్తీ చేయాలని, ఉమ్మడి సర్వీస్‌రూల్ ్స పై పరిష్కారం చూపాలని డిమాండ్ చేసారు. వేతన సవరణ గడువు ముగుస్తున్నందున వెంటనే పిఆర్‌సి కమిటీని వేయాలన్నారు. మన ఊరు–మన బడి కార్యక్రమం అన్ని పాఠశాలలకు వర్తింపజేయాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండలశాఖ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## సివిల్స్ ర్యాంకర్‌కు సన్మానం

**చిట్యాల, మే 29, ప్రభాతవార్త**

మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన శాఖమూరి సాయి ఆశ్రిత్ యూపీఎస్సీ 2022సివిల్స్‌లో ఆల్ ఇండియా 40వ ర్యాంకు సాధించి మండల కీర్తి చాటాడు. ఈమేరకు సోమవారం విరసం రచయిత శాఖమూరి రవి, గేయ రచయిత దసరాకు నరేష్, గాయకుడు పుల్ల ప్రతాప్‌లు కలిసి సాయి ఆశ్రిత్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.



# పాలకుర్తి అభివృద్ధికి మరో వందకోట్లు..!

## ప్రముఖ చారిత్రక ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా పాలకుర్తి

## కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పథకాలే దేశానికి ఆదర్శం

## రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు

**పాలకుర్తి, మే29 ప్రభాతవార్త :** పాలకుర్తి అభివృద్ధికి ఎంతైనా ఖర్చుచేస్తానని ఇప్పటికే రూ.150కోట్లు ఖర్చుచేశానని మరో రూ.100కోట్లు ఖర్చుచేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. సోమవారం పాలకుర్తి దర్దెపల్లి గ్రామాలలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పథకాలే దేశానికి ఆదర్శమన్నారు. త్వరలోనే పాలకుర్తిలో డిగ్రీ కాలేజీని ప్రారంభిస్తామని, వచ్చే విద్యాసంవత్సరం నుంచి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రముఖ చారిత్రక ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా పాలకుర్తి అభివృద్ధి చెందుతుందని, కేసీఆర్ హయాంలోనే పురాతన దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. ఈ అభివృద్ధిని చూడలేకే ప్రతిపక్షాలు కుళ్లకుంటున్నాయని, కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నాయని ప్రజలు వాటిని గుర్తించాలని ఆయన అన్నారు. గతం ఇప్పటి అభివృద్ధిని విశ్లేషించుకోవాలని, వారి విమర్శలు తిప్పికొట్టి కేసీఆర్‌కు అండగా నిలువాలని పిలుపునిచ్చారు. బీసీ కులవృత్తులు చేసుకునే వారికి రూ.1లక్ష చొప్పున ఆర్థిక సహకారం ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని త్వరలో అర్హులను గుర్తించి అందిస్తాం అన్నారు. అలాగే ప్రతీ సామాజికి కులానికి ఒక కమ్యునిటి హాలు అవసరం ఉందని నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు నా బలం బలగం అని, కష్టసుఖాల్లో అందరికి అండగా ఉంటానని తెలిపారు. అనంతరం పాలకుర్తిలోని వైకుంఠధామంను ప్రారంభోత్సవం చేసి పోచమ్మ ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సమావేశంలో డీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్‌ఉషా దయాకర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు పి.నవీన్, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, జడ్పీ కోఆప్సన్ సభ్యులు ఎండి.మదార్, సర్పంచ్‌లు వి.యాకాంతరావు, ఇమ్మడి ప్రకాష్ లావుడియా, శాంతి, భాగ్యమ్మ, ధరావత్ బాలునాయక్, ఎంపీటీసీలు పురుషోత్తం, మంద వీరలక్ష్మి, లలిత, మండల పార్టీ కార్యదర్శి ఎం.ఎల్లయ్య, ఆయా గ్రామాల ఇన్‌చార్జిలు ప్రజలు పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి

## రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్

**మహబూబాబాద్, మే29, ప్రభాతవార్త**

రాష్ట్రముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని రాష్ట్ర గిరిజన, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని 13వ వార్డులో రూ.2.70కోట్ల నిధులతో నిర్మించనున్న బాలికల వసతి భవన నిర్మాణ పనులను ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావులతో కలసి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.5కోట్లతో 24వ వార్డులో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల నూతన తరగతి గదుల భవన సముదాయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పాలకులు 75యేండ్లలో చేయలేని అభివృద్ధికి సిఎం కేసీఆర్ కేవలం తొమ్మిదిన్నర సంవత్సరాల్లో పూర్తిచేసి చూపించారన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. నియోజకవర్గం అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటుందని, పలు అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాడని కొనియాడారు. సిఎం కేసీఆర్ మహబూబాబాద్ నియోజకవర్గానికి కేటాయించిన నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నామన్నారు. గత మహబూబాబాద్‌కు, నేటి మహబూబాబాద్‌కు అభివృద్ధిలో ఎంతో వ్యత్యాసం ఉందని, సిఎం కేసీఆర్ కృషితో జిల్లాను ఏర్పాటు చేసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి సాదిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు, వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, గుండా రాజశేఖర్, ఎడ్ల వేణు, బిఆర్ఎస్ నాయకులు యాళ్ల మురళీధర్‌రెడ్డి, మంగళంపల్లి కన్న, చిదిరాల శరత్, జెర్రిపోతుల వెంకన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైభవోపేతంగా నిర్వహించనున్న దశాబ్ది వేడుకలు

## వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** పండుగ వాతావరణంలో వైభవోపేతంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఏసీపీ దేవేందర్‌రెడ్డిలతో కలిసి వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఎస్ శాంతికుమారి మాటానడుతూ జూన్ 2నుంచి 22వరకు రాష్ట్ర దశాబ్ది వేడుకలలో మన ప్రగతి చాటే విధంగా ఘనంగా నిర్వహించాలని, రైతు దినోత్సవం, ఊరూరా చెరువుల పండుగ నిర్వహణపట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధచూపిస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. రైతు దినోత్సవం నాడు జిల్లాలో ఉన్న రైతు వేదికలో వేడుకలు జరగాలని, ప్రతి గ్రామం ఉంచి రైతులను డప్పులతో ఘనంగా పండుగ వాతావరణంలో రైతు వేదికలను తీసుక రావాలని, అక్కడ ప్రభుత్వం ప్రతీ రైతుకు కల్పించిన సౌకర్యాలు అందించిన సహాయంపై తెలియచేయాలని, భోజన ఏర్పాట్లు ఉండాలన్నారు. జూన్ 8న ఊరూరా చెరువుల పండుగ సందర్భంగా గ్రామాల్లో ఉన్న పెద్దచెరువుల వద్ద బతుకమ్మ, బోనాలతో సాంస్కృతిక కార్యక్రమాలు, కట్టమైసమ్మ పూజ, భోజనాలు పకడ్బందీగా చేయాలని తెలిపారు. విద్యుత్‌రంగంలో గత పరిస్థితి నేడు సాధించి ప్రగతి తెలియచేస్తూ నాడు నేడు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, అలాగే పోలీస్ ఆధ్వర్యంలో సురక్షాదివస్, తెలంగాణ రన్ నిర్వహించాలన్నారు. పారిశ్రామిక ప్రగతి సాగునీటి రంగంలో సాధించిన విజయాలు తెలియచేయాలన్నారు. జూన్ 9న సంక్షేమ సంబురాలు ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రెండవ విడత గొర్రెల పంపిణీ, ఇంటి పట్టాల పంపిణీ, బీసీ కులవృత్తుల ఆర్థికసాయం ప్రారంభించాలన్నారు. అదేవిధంగా నూతన జిల్లాలు, మండలాల, గ్రామాల వివరాలు తెలియచేయాలని, మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో సాధించిన ప్రగతి, కొత్త ఆస్పత్రుల ఏర్పాటు, అందిస్తున్న సేవలు వివరించాలన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి సాధించిన విజయాలు ఘనంగా చాటాలని సీఎస్ తెలిపారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ జూన్ 2న ఉదయం 9గంటలకు కలెక్టరేట్ ప్రాంగణంలో వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని, షెడ్యూల్‌ప్రకారం ప్రతీ రోజు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడానికి గ్రామస్థాయి, మండలస్థాయి, జిల్లాస్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి ఇప్పటికే పలు దఫాలుగా సమీక్ష సమావేశాలు నిర్వహించామని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి కార్యక్రమాల నిర్వహణకు అనువైన ప్రదేశాలను గుర్తించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో అన్ని శాఖల ద్వారా సాధించిన ప్రగతి వివరించేలా పక్బందీగా దశాబ్ది వేడుకలను నిర్వహిస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీపీవో ఇస్మాయిల్, డీపీవో రంగాచారి, డీఏవో వినోద్‌కుమార్, డీసీఓ కిరణ్‌కుమార్, డీఈఓ రాము, విద్యుత్‌శాఖ ఎస్ఈ వేణుమాధవ్, జడ్పీ సీఈవో వసంత, డీఎంహెచ్‌వో డా.ప్రశాంత్, జిల్లా సంక్షేమ అధికారిణి జె.జయంతి, మున్సిపల్ కమిషనర్ రజిత, పీఆర్ ఐబీ మిషన్ భగీరథ ఈఈలు చంద్రశేఖర్, శ్రీనివాస్, డీవీహెచ్‌వో డా.మనోహర్, పాల్గొన్నారు.

# ఉపాధిహామిలో అంతా మాయాజాలం

## గ్రూపుల పేరుతో నిలువుదోపిడి

## పాత పనులకు కొత్త బిల్లులు

## వాటాలుగా పంచుకునే అధికారులేవరు

## అంతా తానై నడిపించే వ్యక్తి ఎవరో



**మహబూబాబాద్ రూరల్, మే29, ప్రభాతవార్త**

ఉపాధిహామి పనులల్లో ప్రజలను ఒక గ్రూపులో 10నుండి 15మంది సభ్యులుగా ఏర్పాటు చేసి ప్రజలకు ఉపయోగపడే పనులను గ్రామాలల్లో ఉపాధిహామి పథకం ద్వారా చేపడుతారు. ఇక్కడ ఉపాధి పనులు చేసే సమయంలో కొంతమంది అధికారుల అండతో ఉపాధిహామి సిబ్బంది నిలువుదోపిడికి ఒడిగడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల ప్రతి గ్రామంలో ఆడిట్ సిబ్బంది ప్రతి పనితోపాటు పనిచేసిన కూలీలను ప్రతి అంశంపై వివరణ కోరిన సమయంలో అవినీతి బాగోతం బయటపడింది. అయితే గతంలో ఎపివోగా పనిచేసిన వ్యక్తి సుమారు సంవత్సరం క్రితం ఇతర మండలానికి బదిలీ కాగా ఆ స్థానంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తికి అధికారులు ఇంచార్జ్ ఎపివోగా బాధ్యతలు ఇచ్చారు. ఈ సమయంలోనే ఉపాధిహామి పనులు చేయకున్నప్పటికీ చేసినట్లు పాత పనులకు కొత్త బిల్లులు మంజూరు చేసినట్లు ఆడిట్‌లో వెల్లడైంది. పనులు చేసే కూలీలల్లో కొన్ని గ్రూపులను సిబ్బంది తమకు అనుగుణంగా మార్చుకొని ఆ గ్రూపులోని సభ్యులు పనికి రాకున్నప్పటికీ వచ్చినట్లు బిల్లులు వేసి మంజూరైన తర్వాత పంపకాలు జరిపినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి సమయంలో అధికారులు ఏ సమయంలో ఎన్ని ఉపాధిహామి పనులు ఏ గ్రామంలో ఎక్కడెక్కడ జరిగాయో జరిగిన పనులకు ఎంత బిల్లులు మంజూరైయ్యాయో పూర్తిస్థాయి విచారణ చేపడితే మరింత అవినీతి అక్రమాలు బయటపడే అవకాశాలు ఉంటాయని ప్రజలు కోరుతున్నారు.

## ఆశించిన తెలంగాణ కోసం

# ఉద్యమానికి సిద్ధం కావాలి

## అమరవీరుల స్థూపం ఆవిష్కరణలో

## రాష్ట్ర ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ కొదండరాం

**మహబూబాబాద్, మే29, ప్రభాతవార్త**

ప్రజలు, నిరోద్యుగులు ఆశించిన తెలంగాణ కోసం మనమంతా మరో ఉద్యమానికి సిద్ధం కావాలని రాష్ట్ర ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ కొదండరాం పిలుపునిచ్చారు. సోమవారం జిల్లాలోని కోర్టు ఎదుట నిర్మించిన అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలకులు మారినంత మాత్రాన తెలంగాణలో పరిస్థితులు మారలేదని ధ్వజమెత్తారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ వచ్చాక మళ్ళీ ఇంతకంటే పెద్దపోరాటం తప్పదని ఆనాడే చెప్పాడని గుర్తుచేశాడు. స్థూపాన్ని నిర్మించుకొని ప్రారంభించుకోవడం అమరవీరులకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టి విజయవంతంగా పూర్తిచేసిన మానుకోట జెఎసికి కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి లోబడి మనం ఆశించిన తెలంగాణ నిర్మాణానికి ఐక్యంగా ముందుకు సాగుదామని సూచించారు. భవిష్యత్తు కార్యాచరణను గుర్తుచేసేలా స్థూపాన్ని నిర్మించారని కొనియాడారు. ఎంతోమంది అమరవీరులు త్యాగాలు చేశారని ఆ పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని గుర్తుచేశారు. పోరాడి సాదించుకున్న తెలంగాణలో ప్రజల కష్టాలు తీరలేదని, ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరలేదని విమర్శించారు. పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడం కోసం రైతన్నలు పడుతున్న గోస వర్ణనాతీతం అని, కోత పేరుతో రైతులను గోస పెడుతున్నారని ఆరోపించారు. పోటీపరీక్షల పేపర్లను అమ్ముకుంటూ విద్యను వ్యాపారంగా మార్చారని, యువత జీవితాలతో లీకెజి ప్రభుత్వం చలగాటం ఆడుతుందని మండిపడ్డాడు. తెలంగాణ రాష్ట్రం కోసం ఏ ఉద్యమ స్ఫూర్తితో పోరాడామో అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కూడా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా, ఉద్యమ నాయకులు, మేధావులు, నిరుద్యోగులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

